Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 17 పేజీలు 8 వెల : 5 గురువారం 03 జూలై 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# పంపుసెట్లకు ఉచితంగా సౌర విద్యుత్

**ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు**

**రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా కుప్పం నియోజకవర్గం**

**స్వర్ణ కుప్పంలో భాగంగా రూ.1292.74 కోట్ల అభివృద్ధి పనులు**

**తుమ్మిశిల ప్రజావేదికలో సిఎం చంద్రబాబు నాయుడు**

చిత్తూరు: రైతుల పంపుసెట్లకు ఉచితంగా సౌర విద్యుత్ అందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాశ్వతంగా విద్యుత్ ఛార్జీలు చెల్లించే పనిలేకుండా ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా నియోజకవర్గం నిలవబోతోందని చెప్పారు.'అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా ఉండాలి. సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి. కుప్పం ప్రజలు తొమ్మిదిసార్లు నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించారు. వైకాపా పాలనతో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. అది తలచుకుంటే భయమేస్తోంది. వ్యవస్థలను నాశనం చేశారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో రూ. 1292.74 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తుమ్మిశిలో నిర్వహించిన 'ప్రజావేదిక' సభలో చంద్రబాబు మాట్లాడారు. కుప్పం రూపురేఖలు మార్చబోతున్నామని అన్నారు. గుంతలు లేని రోడ్లు చేస్తామని చెప్పాం.. పూర్తిచేశాం. కుప్పంలో రూ. 1292.74కోట్లతో పనులు చేపట్టాం. రూ. 3829 కోట్లతో హంద్రీనీవా ద్వారా చివరి ఆయకట్టుకు నీళ్లిస్తాం. 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి నియోజకవర్గంగా కుప్పం నిలిచేలా చర్యలు చేపడతాం. పీఎం సూర్యఘర్ కింద మూడు కిలో వాట్ల విద్యుత్ ఉత్పత్తికి బీసీలకు రూ. 98 వేల రాయితీ ఇస్తాం. కుప్పం ప్రాంతానికి విమానాశ్రయం వస్తుంది. కుప్పం-హోసూరుకు సమాంతరంగా మరో రోడ్డు నిర్మాణం జరుగుతుంది. నియోజకవర్గానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు రానున్నాయని చంద్రబాబు తెలిపారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం బెంగళూరు నుంచి కుప్పం చేరుకున్న సీఎంకు జిల్లా, కుప్పం నియోజకవర్గ నేతలు, కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా మొత్తం రూ. 1292.74 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో ఇప్పటికే రూ. 125.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి. రూ. 47 కోట్లతో 30 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు పూర్తయ్యాయి. రూ. 42.5 కోట్ల వ్యయంతో 46 కిలోమీటర్ల మేర సీసీ రహదారులు, 65 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తి అయ్యాయి. అలాగే తాగునీటి సరఫరా నిమిత్తం రూ. 8.97 కోట్లతో పనులు పూర్తి అవగా.. గోకులం షెడ్లు రూ. 7.63, వీధిదీపాలు రూ. 3.7 కోట్లు, రూ. 1.64 కోట్లతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి అయ్యింది. 1000 మంది మహిళా లబ్దిదారులకు కొత్తగా గ్యాస్

3041 మంది లబ్దిదారులకు కొత్తగా పెన్షన్లను ముఖ్యమంత్రి అందజేశారు.

# తితిదేను అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించాలి



భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్. వేదికపై నారాయణరావు, శ్రీరామ్, వెంకటేశ్వర్లు తదితరులు

విజయవాడ: తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కోరారు. బుధవారం విజయవాడలో నిర్వహించిన జాతీయ హిందూ ధార్మిక సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఇటీవల నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ద్వారా భారతీయ ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి చాటిచెప్పిందన్నారు. సాధు పరిషత్ గౌరవాధ్యక్షుడు అల్లూరి నారాయణరావు మాట్లాడుతూ.. దేవాలయాలపై ఇచ్చిన వివాదాస్పద జీవోను రద్దు చేయాలని, తిరుపతిని ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రకటించి మద్య, మాంస రహితంగా తీర్చిదిద్దాలని కోరారు.

**సమావేశంలో చేసిన తీర్మానాలు**

'గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి. అయోధ్య, కాశీ యాత్రలకు వెళ్లే భక్తులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలి. ప్రతి ఆలయ అర్చకుడికి గౌరవ వేతనం రూ. 10 వేలు ఇవ్వాలి. ప్రతి గ్రామంలోని దేవాలయాల భూముల్లో గోశాలలు నిర్వహించాలి. ప్రతి జిల్లాలో తితిదే ఆధ్వర్యంలో నూతన విద్యాలయాలు ఏర్పాటు చేయాలి' అని కోరుతూ తీర్మానించారు.

ఈ కార్యక్రమంలో సాధు పరిషత్ రాష్ట్ర అధికార ప్రతినిధి తురగా శ్రీరామ్, గాయకుడు గజల్ శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రవి, పెద్ద సంఖ్యలో సాధువులు పాల్గొన్నారు.



2 లో

## ఫార్మా భూములపై కాంగ్రెస్ గద్దలు

అడ్డంగా దోచుకుంటున్న నేతలు

రైతులను మోసం చేస్తున్నా పట్టించుకోరా: కెటిఆర్

## దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

**తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ**

**దీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు**

**రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి**

ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు.



2 లో



2 లో

## హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి

**ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి డ్రాపవుట్స్‌కు గల కారణాలను పరిశీలించండి చాకలి ఐలమ్మ వర్సిటీ నిర్మాణ టెండర్లు త్వరగా ఖరారు విద్యాశృఖపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి**



2 లో

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

**అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం**

**క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే**

**ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు**

**ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం**

**కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన**

ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది.



2 లో

## మాజీ ప్రధాని షేక్ హసీనాకు 6నెలల జైలుశిక్ష



2 లో

## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర

**తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం**

**కార్పొరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు**

**బంజరాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం**

**నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్**



**విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు.**

హైదరాబాద్: పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు.



2 లో

## పాశమైలారం ఘటనపై దర్యాప్తు చేపట్టాలి: ఓవైసీ

ఈ ఘటనలో 38 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, ఇది బాధాకరమైన ఘటన అని అన్నారు. మృతుల్లో ఎక్కువగా జార్ఖండ్‌కు చెందిన వారు ఉన్నారని తెలిపారు. గుర్తించలేనంతగా కాలిపోయిన మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నారని చెప్పారు.

# దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్



హైదరాబాద్: ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అధారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యవస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ 'వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమిషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా భూములపై కాంగ్రెస్ గద్దలు



హైదరాబాద్: హైదరాబాద్ ఫార్మాసిటీ భూములను కాంగ్రెస్ పార్టీ నేతల దోపిడి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలవగానే ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేసి, భూములను రైతన్నలకు తిరిగి ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి, తమ కాంగ్రెస్ లీడర్లతో కలిసి ఫార్మాసిటీ భూములను కొట్టేస్తున్నారు. ఫార్మాసిటీ భూములపై కాంగ్రెస్ నేతలు గద్దల మాదిరి వాలి దోచుకుంటున్నారు. ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతన్నలకు నష్టపరిహారంగా కేటాయించిన ఇండ్ల స్థలాలను కాంగ్రెస్ నేతలు తమ పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. రైతన్నలకు దక్కాల్సిన ఇండ్ల స్థలాలను అతి తక్కువ రేట్లకు బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. రైతన్నలకు నష్టపరిహారం గా దక్కాల్సిన దానిని కాంగ్రెస్ నేతలు ఎందుకు దోచుకుంటున్నారని నిలదీసారు. రాష్ట్ర అభివృద్ధి కోసం భూములు ఇచ్చిన రైతన్నలను కూడా వదలకుండా, దోపిడి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరు సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మరిచిపోయి, ఇప్పుడు రైతులకు ఇవ్వాల్సిన భూములను కాంగ్రెస్ నేతలు స్వాధీనం చేసుకుంటున్నారన్న ఆరోపణలు చేశారు. కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌లో, 'రంగారెడ్డి జిల్లాలో ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం ఇప్పటి వరకు హక్కుగా రావాల్సిన ఇంటి స్థలాలను ఇవ్వలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టు, మీర్‌ఖాన్‌పేట లేఅవుట్‌లో పొజిషన్ ఇవ్వడమైతే ఫలించలేదని గుర్తు చేశారు.రాష్ట్ర అభివృద్ధికి తమ భూములు ఇచ్చిన రైతన్నలను వదలకుండా, నష్టపరిహారంగా ఇచ్చే భూముల్ని కూడా దోచుకుంటున్న తీరు సిగ్గుచేటు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు.

# పాశమైలారం ఘటనపై దర్యాప్తు చేపట్టాలి: ఓవైసీ

హైదరాబాద్:సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ ఫార్మా కంపెనీలో పేలుడు సంభవించి పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు మరణించిన ఘటనపై ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అదొక దురదృష్టకరమైన ఘటన అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. ఈ ఘటనలో 38 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, ఇది బాధాకరమైన ఘటన అని అన్నారు. మృతుల్లో ఎక్కువగా జార్ఖండ్‌కు చెందిన వారు ఉన్నారని తెలిపారు. గుర్తించలేనంతగా కాలిపోయిన మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన తర్వాతనైనా ఘటనపై వేగంగా దర్యాప్తు జరుగుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

ఈ ప్రమాదంలో సిగాచీ ఫార్మా ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పిదం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ఒవైసీ డిమాండ్ చేశారు. కాగా సిగాచీ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిపేయి పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది.



# హిమాచల్‌లో భారీ వర్షాలు

చండీఘడ్: హిమాచల్‌ప్రదేశ్ లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి.ఈ వర్షాకాల సీజన్‌లో ఇప్పటి వరకూ 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు.భారీ వర్షాలకు హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో బియాస్ నది ఉప్పొంగి ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. చండీగఢ్–మనాలీ హైవేలోని మండి–మనాలీ మార్గంలో అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొండచరియలు విరిగిపడిన కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. రాష్ట్రంలోని ప్రధాన నదులకు వరద ప్రవాహం పెరిగింది. పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. అనేక రోడ్లు ధ్వంసమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఎమ్జ్గం÷న్సీ ఆపరేషన్ సెంటర్ జూన్ 20 నుంచి జులై 2 వ తేదీ వరకూ రాష్ట్రంలో వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఓ నివేదిక విడుదల చేసింది. ఆ నివేదికలో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలను వెల్లడించింది. 'ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు పడటం వంటి వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో 51 మంది మరణించారు. దాదాపు 22 మంది గల్లంతయ్యారు. మండి జిల్లాలో అత్యధికంగా 10 మంది మరణించారు. వర్షాలకు సంబంధించిన ఘటనల్లో 103 మంది గాయపడ్డారు' అని సదరు నివేదికలో వెల్లడించింది. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా పలు జిల్లాల్లో అధికారులు పాఠశాలలను మూసివేశారు. మండి, సిర్మౌర్ జిల్లాల్లోని దాదాపు 250కిపైగా రహదారులను అధికారులు మూసివేశారు. అంతేకాదు 614 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 130 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. ఇక భారీ వర్షాల నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ (ఎఓఆ) రెడ్ అలర్ట్ జారీ చేసింది.

# హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి



హైదరాబాద్: ఃూష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని

వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# మాజీ ప్రధాని షేక్ హసీనాకు 6నెలల జైలుశిక్ష



ఢాకా: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ 6 నెలల జైలుశిక్ష విధించింది. ఐసీటీ చైర్మన్ జస్టిస్ ఎండీ గోలం మోర్తుజా మొజుందార్ నేతృత్వంలో త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పును వెలువరించినట్టు 'ఢాకా ట్రిబ్యూన్' తెలిపింది. సుమారు ఏడాది క్రితం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనల నేపథ్యంలో షేక్ హసీనా పదవీచ్యుతురాలయ్యారు. వెంటనే దేశం వదిలిపెట్టి భారతదేశంలో ఆశ్రయం పొందుతున్నారు. ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రిబ్యునల్ షేక్ హసీనాకు గత జూన్‌లో అరెస్టు వారెంట్ చేసింది. బంగ్లాలోని తాత్కాలిక ప్రభుత్వం సైతం షేక్ హసీనాను రప్పించే ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కింద ఐసిటీ 6 నెలల జైలు శిక్ష విధించింది. బంగ్లా నుంచి పారిపోయిన 11 నెల తర్వాత హసీనాకు ఒక కేసులో జైలుశిక్ష పడటం ఇదే మొదటిసారి. కాగా, ఇదే కేసులో హసీనాతో పాటు గోవిందగంజ్‌కు చెందిన రాజకీయ నేత షకీల్ అకాండ్ బుల్బుల్‌కు కూడా ట్రిబ్యునల్ రెండు నెలల జైలుశిక్ష విధించింది. బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి, ఆందోళనలు పతాక స్థాయికి చేరుకోవడంతో 2024 ఆగస్టు 5న షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసారు. ఢాకాలోని అధికార నివాసాన్ని ఖాళీ చేసి దేశం వదిలిపెట్టారు. అనంతరం క్రమంలో ఆమె న్యూఢిల్లీ చేరుకున్నారు. సురక్షిత ప్రాంతంలో ప్రస్తుతం ఆశ్రయం పొందుతున్నారు. స్వదేశంలో రిజర్వేషన్ ఆందోళనలు చెలరేగడం, ఆ తర్వాత జరిగిన అల్లర్లలో 1,400 మంది ప్రాణాలు కోల్పోయారని షేక్ హసీనాపై నేరాభియోగాలు నమోదయ్యాయి. అయితే తనపై వచ్చిన ఆరోపణలను షేక్ హసీనా తోసిపుచ్చారు.

# మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు



ములుగు: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. మేడారం మహా జాతర 2026 తేదీలను కోయ పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరుగనుంది.మేడారంలో 2026లో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతర తేదీలను పూజారులు ఖరారు చేశారు. జాతర తేదీలను పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ప్రకటించారు. బుధవారం మేడారంలోని ఎండోన్‌మెంట్ కార్యాలయంలో పూజారులు, పుర ప్రజలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడారు.2026 జనవరి 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభం అవుతుందని తెలిపారు. 28న బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులను గద్దెలపైకి తీసుకొస్తారని, జనవరి 29వ సాయంత్రం చిలుకలగుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దె మీదకు తీసుకొస్తారని తెలిపారు. అదేవిధంగా జనవరి 30వ తేదీన వన దేవతలకు మొక్కులు చెల్లింపులు, జనవరి 31వ తేదీన తల్లుల వన ప్రవేశం ఉంటుందని ప్రకటించారు. అనివార్య కారణాల రీత్యా 2024 జాతర తేదీలను 9 నెలల ముందుగానే ప్రకటించారు. నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. ఆపై 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు. ఈ జాతరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు కోరుతున్నారు. కాగా.. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతర జరుగుతుంది.

# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం



సంగారెడ్డి: పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు.

# అవినీతి, మోసం చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ 14 లక్షల రూపాయలు స్వాధీనం.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 02.**



జూలై 2 , 2025, తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) మరియు హిందూ ధర్మ ప్రచార పరిషత్ (%HDPP%) పేరును దుర్వినియోగం చేసుకుని, కళాకారుల నుండి లక్షల రూపాయలు మోసగించిన వ్యక్తిని తిరుమల I టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి 14 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు.
వరంగల్ జిల్లా, కాజీపేటకు చెందిన సూత్రపు అభిషేక్ (28)అనే వ్యక్తి, తిరుమలలోని ఆస్థాన మండపంలో "శ్రీనివాస కళార్చన"పేరుతో రెండు రోజుల నాట్య కార్యక్రమాన్ని నిర్వహిస్తానని చెప్పి, (TTD) మరియు HDPP వారి అధికారిక అనుమతి లేకుండానే ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలుకి చెందిన 93 కళాబృందాల నుండి 2,900 కళాకారులను నమ్మించి మోసం చేసి. వారి వద్ద నుండి మొత్తం 35 లక్షల రూపాయలను వసూలు చేశాడు. అభిషేక్, కళాకారులకు వసతి, భోజనం, శ్రీవారి దర్శనం, ప్రసాదం, మెమెంటోలు, శాలువలు వంటి సదుపాయాలు అందిస్తామని హామీ ఇచ్చాడు. అయితే, అతను (TTD) మరియు HDPP వారి అధికారిక అనుమతి లేదని, ఈ మొత్తం ప్రక్రియ ఒక మోసపూరిత అని తిరుమల I టౌన్ పోలీస్ స్టేషన్‌లో Cr. No.43/2025 u/s 316(2), 318(4) BNS ప్రకారం కేసు నమోదు చేయబడింది. ధర్యాప్తులో భాగంగా తిరుమల HDPP గారు విజయశేఖర్ గారి ఆదేశాలు మేరకు I టౌన్ పోలీస్ స్టేషన్ CI జి. విజయ కుమార్ నేతృత్వంలో, %ా×% డి. రమేష్ బాబు మరియు సిబ్బంది జూలై 1, 2025నాడు అభిషేక్‌ను అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి 14 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. అతన్ని తిరుపతి కోర్టులో హాజరు పరిచారు.
(TTD) మరియు HDPP వారి అధికారిక అనుమతి లేకుండా ఎవరూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించరు.
ఎవరైనా ఫేక్ ప్రకటనలు, అనుమతి పత్రాలు చూపిస్తే, వెంటనే స్థానిక పోలీసులకు లేదా (TTD) అధికారులకు రిపోర్ట్ చేయండి అటువంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.
హెచ్చరిక: కళాకారులు, సాంస్కృతిక సంస్థలు ఇటువంటి మోసపూరిత ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని తిరుపతి పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మురుగునీటి కాలువల్లో చెత్త వెయ్యద్దండి.

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, జూలై 02.**





నగరంలోని మురుగునీటి కాలువల్లో చెత్త వేయవద్దని, మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం నగరంలోని 2, 3 వ వార్డులో ప్రజల నుండి వచ్చిన సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి కమిషనర్ పరిశీలించారు. డ్రైనేజీ కాలువల్లో చెత్త ఉండటాన్ని చూసి కాలువల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని మురుగునీటి కాలువలో ప్రజలు చెత్త వేస్తున్నారని దీంతో దాన్ని తొలగించేందుకు సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మీ ఇంటి వద్దకు వచ్చే మునిసిపల్ సిబ్బందికి చెత్త ఇచ్చి నగర సుబ్రతాకు సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. డ్రైనేజీ కాలువల మరమ్మతులు చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. తెలుగు గంగ నీటి పైప్ మరమ్మత్తులు చేసి నీరు వృథా కాకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి రోజు ఇండ్ల వద్ద చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి , డి.ఈ.లు లలిత, శిల్పా, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడీపీ నాయకులు కోదూరు బాల సుబ్రమణ్యం, సిపిఐ నాయకులు చిన్నం పెంచులయ్య, స్థానికులు కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.

# వైసీపీ రౌడీ రాజకీయాలు చేస్తే సహించం.

**నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరి.**

**గత ఇదేళ్ళు ప్రజలకు ఏమి అభివృద్ధి చేశామో చెప్పుకోలేని దుస్థితి లో వైసీపీ నేతలు ఉన్నారు.**

**వైసీపీ నాయకులు మళ్ళీ పాదయాత్ర పేరుతో తిరిగితే ప్రజలే చెప్పులు వేస్తారు.**

**సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నారు.**

**దామగటల్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఘన స్వాగతం.**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జూలై 2:**



గత ఇదేళ్ళ పాలనలో ప్రజలకు ఏమి అభివృద్ధి చేశామో చెప్పుకోలేని దుస్థితిలో వైసీపీ నాయకులు ఉన్నారని, వై ఎస్ జగన్ రౌడీ రాజకీయాలు మా ప్రభుత్వంలో చెల్లవని, వైసీపీ నాయకుల చెత్త రాజకీయాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ రౌడీ రాజకీయాలు చేస్తే సహించమని, ప్రజల్లోకి వెళ్లి గత ఐదేళ్లలో ఏంచేశారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. వైసీపీ నాయకులు చెత్త రాజకీయాలు చేయాలని వస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. వైసీపీ నేతలు పాదయాత్రలు చేస్తే ప్రజల చెప్పు దెబ్బలు పడతాయని
అన్నారు. గత ఇదేళ్లలో వైసీపీ ఏమి అభివృద్ధి చేసిందో చెప్పే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు పాలనకు రాష్ట్ర ప్రజలందరి మద్దతు ఉందని, అందుకు ఉదాహరణ గత ఎన్నికల్లో వైసీపీకి మెజారిటీ ఇచ్చిన దామగట్ల అంటూ ఆ గ్రామ ప్రజలు, మహిళలచే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జై టీడీపీ, జై చంద్రబాబు, జై లోకేష్ అని ని న ా ద ా ల ు చేయించారు.అనంతరం ఎంపీ మాట్లాడుతూ మొదటి సంవత్సరం ఉమ్మడి పాలనలో ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించాం, పెన్షన్ పెంచి ప్రతి నెల 1వ తేదిననే ఇంటికి వచ్చి పంపిణి చేస్తున్నాం, తల్లికి వందనంతో ఇంట్లో చదువుకుంటున్న అర్హులైన వారికి డబ్బులు తల్లుల అకౌంట్ కే జమ చేస్తున్నాం, శాంతి భద్రతల్లో రాజీలేదని, అభివృద్ధి, సంక్షేమ దిశగా మా, మన అందరికి ఉమ్మడి ప్రభుత్వం ముందుకు వెళుతుందని, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకే సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఇంటింటికి వచ్చామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. కార్యక్రమంలో నంద్యాల టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు దేవళ్ల మురళి, గ్రామ సర్పంచి మాధవరం సుశీలమ్మ, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. కాకరవాడ చిన్న వెంకటస్వామి, దక్షిణ మధ్య రైల్వే జోనల్ బోర్డు మెంబర్ నాగేశ్వరావు, పోతుల రఘురామిరెడ్డి, కౌన్సిలర్ చాంద్ భాషా, లాల్ ప్రసాద్, మురళీరెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, టీడీపీ మైనార్టీ నాయకులు మొల్ల ఉసెన్ మియ్యా, కిషోర్, శైలజ, యరవల్ల శేషన్న, మనయ్య, నర్ర ఉషనయ్య, ప్రజలు, మహిళలు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం సరిగా పెట్టడం లేదని ఎంఈఓకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు

**బేతంచర్ల .ఉత్తేజిత ప్రతినిధి. బేతంచర్ల**



మండల పరిధిలోని కొమ్మూరి కొట్టాల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వన్డే నిర్వాహకులు విద్యార్థులకు సక్రమంగా భోజనం పెట్టడం లేదని మండల విద్యాశాఖ అధికారికి సోమశేఖర్,కు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు.బుధవారం ఎంఈఓ సోమశేఖర్,ఎస్సై రమేష్ బాబు,ల ఆధ్వర్యంలో నిర్వాహకురాలు నాగలక్షమ్మ,ను విచారించారు విద్యార్థులు మాట్లాడుతూ భోజనానికి ఒకసారి కన్నా ఎక్కువ పోతే పెట్టడం లేదని తెలిపారు.తల్లిదండ్రులు అడిగిన సరైన సమాధానం ఇవ్వడం లేదని అన్నారు తల్లిదండ్రులు మాట్లాడుతూ నిర్వాహకురాలు నాగలక్ష్మమ్మ,పై చర్యలు తీసుకోవాలని కోరారు.హెడ్ మాస్టర్ జోష్న,ఆధ్వర్యంలోస్కూల్ కమిటీ సభ్యులతో సమావేశ నిర్వహించి నిర్వాహకురాలపై చర్యలు తీసుకుంటామని అన్నారు.



# రైతులు పంటల బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి.

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**

రైతులు ఖరీఫ్ సీజన్లో సాగు చేసినటువంటి పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన మరియు వాతావరణ బీమా యోజన కింద పంటలకి ఇన్సూరెన్స్ చేసుకోవాలని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ తెలిపారు. సోమవారం పోలకల్ గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో పంట సాగు చేస్తున్నటువంటి రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన మరియు వాతావరణ బీమా యోజన కింద ఎకరం వరికు 80 రూపాయలు, మొక్కజొన్న 66 , కందులు 44, ఎండుమిర్చి 360, జొన్న 38, ఆముదం 36, కొర్ర 32, ఉల్లి 90 రూపాయలు, సజ్జలు 32 రూపాయల చొప్పున చెల్లిస్తే పంటల భీమ వర్తిస్తుందని, అదేవిధంగా వాతావరణ బీమా యోజన పథకం ద్వారా పత్తి పంటకు ఎకరంకు 2000 రూపాయలు, వేరుశనగ కు 500 రూపాయలు చెల్లించి మీ యొక్క పంటలకు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రం ఇంచార్జను సంప్రదించి, పంటలకు బీమా చేసుకోవాల్సిందిగా తెలిపారు. అలాగే ఇంకా ఎవరైనా రైతులు ఖరీఫ్ సీజన్ సాగు చేయని వారు ఉన్నట్లయితే వారికి సబ్సిడీ ద్వారా కందులు, వేరుశనగ మరియు జొన్నల విత్తనాలు ఇవ్వబడునని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకంకి అర్హులై, ఈ కేవైసీ చేయించుకొని రైతులు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రం ఇంచార్జిలను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హిమబిందు, విఏఏ ఆఫ్రిన్, ఎంపీఈఓ భాస్కర్ మరియు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన వీధి విక్రయదారులు అందరికీ గుర్తింపు కార్డులు త్వరలోనే అందజేస్తాం.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 02.**





నగర్ పరిధిలో అర్హులైన వీధి విక్రయదారులు గుర్తించి అందరికీ నగరపాలక సంస్థ తరపున గుర్తింపు కార్డులు త్వరలో అందిస్తామని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. వీధి విక్రయదారులను గుర్తించడం, నిబంధనలపై వార్డ్ వెల్ఫేర్ సెక్రటరీలు, ఆర్.పిలకు బుధవారం కచ్చపి ఆడిటోరియం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వీధి విక్రయదారుల పై జరుగుతున్న సర్వే పారదర్శకంగా ఉండాలని అన్నారు. ఈ సర్వే రెండు మూడు రోజుల లోపల పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా సర్వే లో నమోదు కాని వీధి విక్రయదారులను సంబంధిత వార్డ్ వెల్ఫేర్ సెక్రెటరీ, ఆర్.పిలతో నమోదు చేయించాలని అన్నారు. సర్వే పూర్తైన వెంటనే గుర్తించబడిన వీధి విక్రయదారులకు నగరపాలక సంస్థ ఆమోదంతో గుర్తింపు కార్డులను పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా ఇతరులు గుర్తింపు కార్డులు ఇస్తే అవి చెల్లవని తెలిపారు. గుర్తింపు కార్డుల కొరకు 200 రూపాయలు ఇండియన్ బ్యాంకు టౌన్ వెండింగ్ కమిటీ, తిరుపతి అకౌంట్ (%ాదీ ా/ఎ%- 8074122243) నకు జమ చేయాలని తెలిపారు. అనంతరం వెండింగ్ జోన్స్ ను ఏర్పాటు చేసి, కొన్ని గ్రీన్ జోన్స్ (ఫ్రీ వెండింగ్ జోన్స్), అంబర్ జోన్స్ (రిస్ట్రిక్టెడ్ వెండింగ్ జోన్స్) మరియు రెడ్ జోన్స్ (నో వెండింగ్ జోన్స్) ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రీన్ జోన్ నందు పూర్తిగా వ్యాపారం చేసుకోవడానికి అనుమతి ఇస్తారని, అంబర్ జోన్ నందు నిర్ణీత సమయము నందు మాత్రమే వ్యాపారం చేసుకోవచ్చునని, రెడ్ జోన్ నందు పూర్తిగా వ్యాపారము చేసుకోరాదని తెలిపారు. నగరపాలక సంస్థ గుర్తింపు కార్డు ఉన్న వారిని మాత్రమే
వ్యాపారం చేసుకొనుటకు అనుమతిస్తారని తెలిపారు. గుర్తింపు పొందిన వీధి విక్రయదారుల నుండి ఎటువంటి రుసుము ఎవ్వరికీ చెల్లించనవసరము లేదని తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ మంజూరు చేసిన గుర్తింపు కార్డు మాత్రమే చెల్లుబాటు అవుతాయని, మరి ఏ ఇతర ప్రైవేటు వ్యక్తులు మంజూరు చేసిన ఐ.డి కార్డులు చెల్లవని కూడా తెలిపారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మెప్మా సి.యం.యంలు కృష్ణవేణి, సోమ కుమార్, సిఓలు, స్ట్రీట్ వెండార్స్ యూనియన్ నాయకులు శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీ కర్నూల్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన గుదిపి సామేలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ామంత్రాలయం జులై 2 బుధవారం నియోజకవర్గం నివాసి అయిన గుదిపి సామేలు గారిని కర్నూలు జిల్లా అధ్యక్షునిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ ప్రకటించడం జరిగింది.
గుదిపి సామేలు కర్నూలు జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక అయినందున ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మిగనూర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన అభినందన సభలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర కార్యదర్శి మరియు రాయలసీమ జోనల్ ఇంచార్జ్ మంచాల లక్ష్మీనారాయణ నియామక పత్రం అందజేయడం జరిగింది.
ఈ అభినందన సభకు అధ్యక్షత ఆలురూ నియోజకవర్గ ఇన్చార్జి రామలింగయ్య గారు బాధ్యత వహించడం జరిగింది. ముఖ్య అతిథి అయినటువంటి మంచాల లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలను కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక మోసపూరితమైన హామీలను ఇచ్చి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని చేపట్టి ఇంతవరకు హామీలలో కనీసం సగం కూడా నెరవేర్చని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉన్నది అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇంతవరకు రైతులకు ఎటువంటి ఆర్థిక సహాయం అందించకపోగా,మహిళలపై జరుగుతున్నటువంటి దురాగతాలను అరికట్టలేకపోతున్నదని రాబోయే రోజులలో బహుజన సమాజ్ పార్టీని అధికార దిశగా తీసుకెళ్లి బహుజనులకు జరుగుతున్న అన్యాయాలను జరగకుండా ఆపుతామని అలాగే ఎస్సీ, ఎస్టీ ,బిసి, మైనారిటీ లు అయినటువంటి బహుజనులు ఎవరి వాటా వారికీ జనాభా దమాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో అందరికీ సీట్లతో పాటు ఆర్థిక సమానత్వం బహుజన సమాజ్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గుదిపి సామేలు గారిని నియోజకవర్గస్థాయి నాయకులందరూ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమలో కర్నూలు జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్,ఆలూరు నియోజకవర్గం అధ్యక్షులు రామలింగయ్య, ఎమ్మిగనూరు నియోజకవర్గం అధ్యక్షులు ఆరేకంటి నాగరాజు, మంత్రాలయం నియోజకవర్గం అధ్యక్షులు మోహన్, ఆదోని నియోజకవర్గం అధ్యక్షులు ఫయాజ్ భాష , ఎమ్మిగనూరు అసెంబ్లీ ఇంచార్జి అంద్రి బంగారప్ప, బహుజన సమాజ్ పార్టీ మాజి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు హనుమన్న పార్టీ నాయకులు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం'



ఎమ్మిగనూర్ పట్టణ 30వ వార్డు లో బోయ ఈరమ్మ అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి 10:30 గంటల సమయంలో మృతి చెందింది విషయని తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ యం.మధుబాబు ఊరిలో లేకపోవడంతో తన సోదరుడు అయినటువంటి మాల మహానాడు పట్టణ అధ్యక్షులు సత్య కు విషయం తెలిపారు వెంటనే అక్కడికి వెళ్లి ఆమె మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు మాజీ కౌన్సిలర్ యం.మధుబాబు ఆదేశాల మేరకు "మట్టి ఖర్చులకు 3,000/- రూపాయలు ఆర్థిక సహాయం" అందించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం.



ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతున్న కూటమి ప్రభుత్వం.సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జులై 2 :**

పరిపాలన దక్షుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం కొత్తపల్లి మండలం గువ్వలగుంట్ల, వీరాపురం గ్రామాలలో ఎమ్మెల్యే ప్రారంభించారు .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేలు చొప్పున మంజూరు చేసిన ప్రభుత్వం తల్లుల ఖాతాల్లో జమ చేసిందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులు, కుష్టు రోగులకు రూ.6 వేలు, కిడ్నీ, కాలేయం, తలసీమియా బాధితులకు రూ.10 వేలు, పూర్తి వైకల్యం ఉన్న వారికి రూ.15 వేలు చొప్పున ప్రతి నెలా తమ ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎంపీ పేర్కొన్నారు. దీపం పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, కన్వీనర్ నారపు రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లింగస్వామి గౌడ్,గ్రామ బూత్ ఇంచార్జ్ జానకిరాముడు, పోత నారాయణ, సహదేవుడు, మండల నాయకులు, యూనిట్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు, మండల అధికారులు పాల్గొన్నారు.

# జగనన్న కాలని పరిస్థితి దారుణం

## సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ డిమాండ్



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూలై 2 :**

నందికొట్కూరు మునిసిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీ (లేఅవుట్-3) లో రోడ్ల మరమ్మతులు తక్షణమే చేపట్టాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ డిమాండ్ చేసింది. బుధవారం నాడు జగనన్న కాలనిని సిపిఐ ఎంఎల్ లే బరేషన్ పపార్టీ నాయకులు క పర్యటించి అక్కడి దారుణ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ...ఇటీవల కురిసిన స్వల్ప వర్షానికే రోడ్లు నీటిమునిగి, ఓ స్కూల్ వాన్ గుంతలో ఇరుక్కుపోయింది. ఆ సమయంలో వాహనంలో చిన్న పిల్లలు ఉండగా, స్థానికులు ట్రాక్టర్ సాయంతో బయటకు లాగడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు.నిన్న రాత్రి వర్షానికి బస్సులు, ఆటోలు మెయిన్ రోడ్డులోనే నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని, కాలనీలో కనీసం గ్రావెల్ లేదా బిల్కుతోలి వేసిన స్థితి కూడా లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు లేకపోవడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.కాగా కాలనీలో తాత్కాలికంగా గ్రావెల్ రోడ్లు వేయాలి, బోర్లు రిపేర్ చేయాలి, ట్యాంకులకు తాగునీరు అందించాలి, వీధిలైట్లు ఏర్పాటు చేయాలి, అలాగే మున్సిపాలిటీ ఇంజనీరింగ్ సెక్షన్ నుండి ఓ వర్కర్‌ను నియమించాలి అని డిమాండ్ చేశారు.ప్రస్తుతం రాత్రివేళ వెలిగించే వీధిలైట్లు పగలు కూడా వెలుగుతూ ఉండటంతో విద్యుత్ వృథా అవుతోంది. ఈ లోపాన్ని సరిదిద్దకపోతే త్వరలో వీధిలైట్లు పనిచేయకపోయే ప్రమాదం ఉందని, దీంతో రాత్రి సమయంలో విషపురుగులు ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయని నివాసితులు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించబడతాయని హెచ్చరించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వి. సుధాకర్, షేక్షావలి, మండ్ల స్వాములు, హుస్సేన్ భాష, ఆటో చంద్ర, బి. మధు, ఎస్. మహమ్మద్, సయ్యద్ బాషా, రఫీ, జనార్ధన్, వెంకటశివుడు తదితరులు పాల్గొన్నారు.

# గువ్వలకుంట్లలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

## నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూలై 2 :**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కును నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య నందికొట్కూరు నియోజకవర్గం లోని కొత్తపల్లి మండలం గువ్వలగుంట్ల గ్రామానికి చెందిన బోయ దర్గయ్య (డెత్)కు, 2,01,219 /-రూపాయలకు సంబంధించిన చెక్కును గోకవరం గ్రామంకు చెందిన ఆకుల శివప్రసాద్కు , 40,000/- రూపాయల చెక్కు మరియు మాడుగుల గ్రామంకు చెందిన బోయ పెద్ద మద్దిలేటికు 40,437/- రూపాయల చెక్కును, మరియు వీరాపురం గ్రామంకు చెందిన నల్లల శివ చక్రధర్ కు 2,00,500/-రూపాయలకు సంబందించిన చెక్కు ను అందించారు.ఈ కార్యక్రమంలో మండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, కన్వీనర్ నారపు రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లింగస్వామి గౌడ్,గ్రామ బూత్ ఇంచార్జ్ జానకిరాముడు, పోత నారాయణ,సహదేవుడు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ వాహనాలు కొనేవారికి శుభవార్త..



ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి అదిరే శుభవార్త. విద్యుత్తు వాహనాలపై రాయితీ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పరిశ్రమ వర్గాల నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో ఫేమ్-2 రాయితీ పథకాన్ని మరో 4 నెలల పాటు పొడిగిస్తోంది. ఆ వివరాలు ఓసారి తెలుసుకుందాం.

దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు మంచి డిమాండ్ ఉంది. ఎలక్ట్రిక్ స్కూటర్లు, బైక్స్, ఆటోలు, కార్లు కొనుగోళ్లు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో విద్యుత్తు వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఫేమ్-2పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీని ద్వారా రాయితీలు కల్పిస్తోంది. ఇప్పుడు ఈ ఫేమ్ 2 పథకాన్ని మరో నాలుగు నెలల పాటు పొడిగిస్తున్నట్లు సమాచారం. అందుకోసం అదనంగా రూ. 500 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. ఐదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ స్కీమ్ 2024 మార్చి 31 తో ముగియనుంది. ఈ క్రమంలో ఈ రాయితీ పథకాన్ని మరో 4 నెలల పాటు పొడిగించాలని కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి.

ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఫేమ్ 2 రాయితీ పథకాన్ని తాత్కాలికంగా పొడిగిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నట్లు సీఎన్‌బీసీ- టీవీ 18 వెల్లడించింది. విద్యుత్తు వాహనాల విక్రయాలు క్రమంగా పుంజుకుంటున్న క్రమంలో ఈ పథకాన్ని తొలగించడం ప్రతికూల ప్రభావం చూపుతుందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ధరలు పెరగడంతో విక్రయాలు ఒక్కసారిగా పడిపోయే ప్రమాదం ఉందని పేర్కొంటున్నాయి.

ఫేమ్- పేరిట ఇప్పటికే రెండు విడతల్లో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లకు రాయితీలు అందించింది కేంద్ర ప్రభుత్వం. ఫేమ్- 3 ని కూడా తీసుకొచ్చే ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆర్థిక శాఖకు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రతిపాదనలు సైతం పంపించింది. రూ. 12,600 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. తాజాగా ఫేమ్- 2 పొడిగింపు నేపథ్యంలో ఫేమ్- 3 రాయితీ పథకానికి సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆమోదం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫేమ్- 3 దాదాపు రెండేళ్ల పాటు అమలులో ఉండే అవకాశాలు ఉన్నాయి. ఎలక్ట్రిక్ ట్రక్కులు, ట్రాక్టర్లు, ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహనాలకు రాయితీలు అందించేందుకు ఫేమ్ 3 తీసుకురానుంది. వాహన్ వెబ్‌సైట్ ప్రకారం 2024 ఫిబ్రవరిలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు 24 శాతం పెరిగాయి. 2023, ఫిబ్రవరి నెలలో 66,053 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి.. ఈ సారి అవి 81,963 యూనిట్లకు పెరిగింది. ఈ ఆర్థిక 2023-24 ఏడాదిలో 8 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు జరిగాయి. అందులో ఎక్కువగా టూ వీలర్లు ఉన్నట్లు తెలుస్తోంది.

# మహిళల కోసం స్పెషల్..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు బ్యాంకులు మహిళల ఆర్థికాభి వృద్ధిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాయి. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు, బ్యాంకులు అందిస్తున్న వివిధ పథకాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం వివిధ రకాల సంక్షేమ, ఆర్థికాభివృద్ధి కోసం వివిధ రకాల పథకాలను అమలు చేస్తున్నాయి. వర్గాల వారీగా చాలా రకాల పథకాలు తీసుకొస్తుంటాయి. అయితే, అందులో కొన్ని మాత్రమే ప్రజలకు చేరువుతున్నాయి. చాలా పథకాల పేర్లు కూడా ప్రజలకు తెలియకపోవడం గమనార్హం. అలాగే ప్రభుత్వాలు, బ్యాంకులు మహిళా సాధికారత కోసం ఎన్నో రకాల పథకాలను అందిస్తున్నాయి. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అందిస్తున్న ఈ పథకాల గురించి ఈ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓసారి తెలుసుకుందాం. ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటు న్నాయి. అందులో భాగంగా వారికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నాయి. సేవింగ్స్ ఖాతాల నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్లు, క్రెడిట్ కార్డులు, రుణాలు వంటి ఎన్నో రకాల ప్రత్యేక పథకాలను తీసుకొచ్చి లబ్ధిచేకూ రుస్తున్నాయి. అలాగే బ్యాంకులు సైతం వివిధ రకాల స్కీమ్స్, ప్రత్యేక ఆఫర్ల ద్వారా మహిళలకు అండగా నిలుస్తున్నాయి. మహిళాసాధికారత కోసం దేశీయ అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్త్రీ శక్తి స్కీమ్ తీసుకొచ్చింది. దీని ద్వారా తమ వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు రూ.50 లక్షల వరకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తోంది. మరోవైపు.. ఓరియంటల్ బ్యాంక్ మహిళా వికాస్ యోజన పేరుతో మహిళల చిన్న వ్యాపారాలకు రూ. 25 లక్షల వరకు ఎలాంటి కొల్లాటరల్ లేకుండా రుణాలు ఇస్తోంది. అలాగే భారతీయ మహిళా బ్యాంక్, అన్నపూర్ణ స్కీమ్ వంటివి సైతం మహిళల కోసం తీసుకొచ్చారు. ప్రభుత్వ పథకాలు.. మహిళలు వ్యాపారంలో రాణించేందుకు స్కీమ్ ద్వారా వ్యాపారాలకు కావాల్సిన రుణాలు, గ్రాంట్లను అందించడంతో పాటు శిక్షణ సైతం ఇస్తోంది కేంద్ర ప్రభుత్వం. అలాగే మహిళా శక్తి కేంద్రాల ద్వారా కూడా నైపుణ్యాభి వృద్ధిలో శిక్షణ ఇస్తోంది. వీటి ద్వారా మహిళలు ఉపాధి పొందేందుకు కృషి చేస్తోంది. అలాగే మహిళా ఇ-హాత్ ద్వారా తమ వ్యాపారాలు, ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తోంది. అలాగే ముద్రా లోన్స్ లో మహిళలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తోంది. ప్రధాన మంత్రి రోజ్గార్ యోజన, మహిళా ఉద్యమ్ నిధి, ఉద్యోగిని స్కీమ్స్, లక్‌పతిదీదీ స్కీమ్ వంటివి తీసుకొచ్చింది కేంద్రం. మహిళా సాధికారత కోసం చాలా రకాల పథకాలు అందిస్తోంది. పెట్టుబడుల విషయానికి వస్తే.. మహిళా సమ్మాన్ బచత్ పత్ర యోజన ప్రకటించారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్. ఈ స్కీమ్ ద్వారా 7.5 శాతం వడ్డీ ఇస్తోంది. అలాగే 10 ఏళ్లలోపు ఆడ పిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ తీసుకొచ్చారు. దీని ద్వారా 8.2 శాతం మేర వడ్డీ కల్పిస్తోంది. అలాగే మహిళా సమ్మాన్ సేవింగ్స్ స్కీమ్ ద్వారా రెండేళ్ల డిపాజిట్లపై అధిక వడ్డీ కల్పిస్తోంది. వీటితో పాటు నెలవారీ కనీస బ్యాలెన్స్, బ్యాంక్ లావాదేవీల్లో ప్రత్యేక ప్రయోజనాలు కల్పిస్తున్నాయి బ్యాంకులు. వివిధ రకాల లోన్ల ప్రాసెసింగ్ ఫీజు, వడ్డీ రేట్లపైనా పలు బ్యాంకులు డిస్కౌంట్స్ అందిస్తున్నాయి.

# 217 సార్లు కోవిడ్ టీకా వేయించుకున్న 62 ఏళ్ల వ్యక్తి...

**కోవిడ్ టీకాలు దుష్ప్రభావాలకు కారణ మవుతా యి. వీటిలో టీకా తీసుకున్నప్పుడు చేయి నొప్పి కలగడమనేది ఓ సాధారణ ప్రభావం. లేదంటే జ్వరం, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. 'అతడి రోగనిరోధక వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి వివిధ గుర్తులను కూడా పరిశీలించారు. ఇందులో ప్రధానమైన రెండు కణ వ్యవస్థలు కణాలు, కణాలు ఉన్నాయి. హైపర్ వాక్సినేషన్ ద్వారా తరుచూ వైరస్‌కు గురికావడం రోగనిరోధకతను దెబ్బతీస్తుందనే ఆందోళనలకు విరుద్ధంగా అతడిలో కణాలు, కణాల ఉత్పత్తి పరిమాణాన్ని పెంచింది' అధ్యయనం కనుగొంది.**




నాలుగేళ్ల కిందట ప్రపంచంపై కరోనా మహమ్మారి దాడిచేసి లక్షల మంది ప్రాణాలను తీసింది. ఈ వైరస్ బారినపడి కోట్లాది మంది బాధితులయ్యారు. కోవిడ్-19ను అడ్డుకోడానికి యుద్ధ ప్రాతిపదికన అన్ని దేశాలు టీకాల కోసం ప్రయోగాలు మొదలుపెట్టాయి. క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి, వ్యాక్సిన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. వ్యాక్సిన్లు రావడంతో జనం కుదుటపడ్డారు. కానీ, వీటి వల్ల కూడా దుష్ప్రభావాలు ఉన్నాయనే ప్రచారం కూడా సాగింది. కానీ, దీనికి విరుద్ధంగా ఓ వ్యక్తి 200 డోస్‌లు తీసుకున్నాడు.ప్రపంచానికి కంటిమీద కునుకులేకుండా చేసిన కరోనా మహమ్మారిని నిలువరించే టీకా అందుబాటులోకి రాగానే ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రెండు డోస్‌లు వేసుకుని, తరువాత బూస్టర్ డోసుపై చాలా చర్చ జరిగింది. కానీ, అయితే జర్మనీకి చెందిన ఓ వ్యక్తి ఏకంగా 2017సార్లు కోవిడ్-19 టీకా తీసుకున్నాడు. కేవలం 29 నెలల వ్యవధిలోనే ప్రయివేట్‌గా టీకా తీసుకున్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. పోనీ 62 ఏళ్ల అతడు క్లినికల్ ట్రయల్స్‌లో భాగంగా తీసుకున్నాడా? అంటే అదీకాదు. వైద్య సలహాలకు విరుద్ధంగా ఇలా చేసినట్టు ఈ కేసు గురించి ది లాన్సెట్ ఇన్ఫెక్టిసియస్ డిసీజెస్ జర్నల్ ప్రచురించింది. ఆయన తీసుకున్న 217 డోసుల్లో 134 అధికారిక వర్గాల ద్వారా తీసుకున్నట్టు ధ్రువీకరించారు. మిగతా 83 మాత్రం ఆయన తనకు తానుగా తీసుకున్నాడు.

అయితే, ఆయనకు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలూ ఎదురు కాలేదని ఎర్లాంజెన్-న్యూరెంబర్గ్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు చెప్పారు. 'ఈ విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకున్నాం' అని ఆ యూనివర్సిటీ మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ కిలియన్ స్కోబర్ పేర్కొన్నారు. "మేం ఆయనను వివిధ పరీక్షల కోసం ఎర్లాంజెన్ యూనివర్సిటీకి రప్పించాం.. ఆయన కూడా ఈ పరీక్షలు చేయించుకోవడానికి ఎంతో ఆసక్తి చూపారు. ఆయన నుంచి రక్తం, లాలాజాల నమూనాలను సేకరించాం" అని డాక్టర్ కిలియన్ స్కోబర్ తెలిపారు.

వీటితోపాటు గతంలో ఆయన నుంచి వైద్య పరీక్షల కోసం తీసుకున్న గడ్డకట్టిన రక్త నమూనాలను పరీక్షించారు. "అధ్యయనం సమయంలో మరోసారి ఆయన టీకా తీసుకున్నప్పుడు కూడా మేం రక్త నమూనాలను సేకరించాం" అని చెప్పారు. "టీకాలకు రోగనిరోధక వ్యవస్థ ఎలా ప్రతిస్పందిస్తోందనే విషయాన్ని నిర్ధరించడానికి ఈ నమూనాలను ఉపయోగిస్తాం' అని తెలిపారు.

ఒక వ్యక్తికి 217 సార్లు టీకాలు ఇచ్చారనే విషయంపై మాగ్డెబర్గ్ నగర పబ్లిక్ ప్రాసిక్యూటర్ విచారణ ప్రారంభించారు. ఈ మేరకు ఆయన 130 సార్లు టీకాలు ఇచ్చినట్టుగా ఆధారాలు సేకరించారు. అయితే దీనిపై ఇప్పటిదాకా నేరాభియోగాలు నమోదు చేయలేదు. కోవిడ్ టీకాలు ఇన్ఫెక్షన్లకు కారణం కావు. కానీ వ్యాధులతో ఎలా పోరాడాలో శరీరానికి నేర్పుతాయి. అయినప్పటికీ, 'హైపర్ వాక్సినేషన్' నియమావళికి నేరుగా ఆపాదించవచ్చా? అనేది అస్పష్టంగా ఉందని పరిశోధకులు హెచ్చరించారు. అల్బర్ట్ ఐన్‌స్టీన్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన మైక్రోబయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎమిలీ హ్యాపీ మిల్లర్ మాట్లాడుతూ.. 'సరైన మార్గదర్శకాలను అనుసరించకుండా ఓ వ్యక్తి వందల సంఖ్యలో కోవిడ్ టీకాలు తీసుకోవడం అనేది చాలా అసాధారణ సంఘటన.. టీకా మొదటి మూడు డోస్‌లతో రక్షించిడం వల్ల బహుశా అతడు కోవిడ్ బారినపడకపోవచ్చు. అతని ప్రవర్తన గురించి కూడా మాకు ఏమీ తెలియదు.' అని అన్నారు. ఎంఆర్ఎన్ఏ టీకాలు శరీర కణాలకు వైరస్‌కు సంబంధించిన జెనెటిక్ కోడ్‌ను చూపేలా పనిచేస్తాయి. దీన్ని రోగనిరోధక వ్యవస్థ గుర్తించి కోవిడ్ మీద పోరాటం చేయడం ఎలాగో తెలుసుకుంటుంది. కానీ, పదేపదే టీకాలు ఇవ్వడం వల్ల రోగనిరోధక వ్యవస్థలోని కొన్ని కణాలు క్రియాశీలతను కోల్పోతాయి. అయితే, ఆశ్చర్యకరంగా ఈ జర్మనీ వ్యక్తిలో అలాంటి లక్షణాలేవీ కనిపించలేదని పరిశోధకులు గుర్తించారు. దీంతోపాటు ఎప్పుడూ కరోనా బారినపడిన లక్షణాలను కూడా గుర్తించలేదు.

రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు తాము ఈ 'హైపర్ వ్యాక్సినేషన్' విధానాన్ని ఆమోదించబోమని పరిశోధకులు తెలిపారు. అయితే జర్మనీ వ్యక్తిపై జరిపిన అధ్యయనం ద్వారా ఎలాంటి తుది నిర్ణయానికీ రాలేకపోయారు గానీ, కొన్ని సూచనలు చేయగలిగారు. "తాజా పరిశోధనల ద్వారా సాధారణ టీకాలతో పాటు మూడు డోసుల వ్యాక్సినేషన్ అనేది ఆమోదనీయమైన విధానమే' అని యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. కోవిడ్ టీకాలు సాధారణంగా సమయానుకూలంగా ఇస్తారు. కానీ రోగనిరోధక వ్యవస్థ అతి బలహీనంగా ఉన్న కొంత మందికి ఇతర సమయాల్లో అవసరాన్ని బట్టి అదనపు డోసులు ఇవ్వాల్సి రావచ్చు. ఇలాంటి వారిని జాతీయ ఆరోగ్య సంస్థే సంప్రందించి, అర్హులను గుర్తిస్తుంది. కోవిడ్ టీకాలు దుష్ప్రభావాలకు కారణమవుతా యి. వీటిలో టీకా తీసుకున్నప్పుడు చేయి నొప్పి కలగడమనేది ఓ సాధారణ ప్రభావం. లేదంటే జ్వరం, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. 'అతడి రోగనిరోధక వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి వివిధ గుర్తులను కూడా పరిశీలించారు. ఇందులో ప్రధానమైన రెండు కణ వ్యవస్థలు కణాలు, కణాలు ఉన్నాయి. హైపర్‌వాక్సినేషన్ ద్వారా తరుచూ వైరస్‌కు గురికావడం రోగనిరోధకతను దెబ్బతీస్తుందనే ఆందోళనలకు విరుద్ధంగా అతడిలో కణాలు, కణాల ఉత్పత్తి పరిమాణాన్ని పెంచింది'

ఉత్తేజిత దినపత్రిక



# హైదరాబాద్ కంపెనీ ఆఫర్.. 100 షేర్లుంటే రూ.8000 లాభం..



హైదరాబాద్‌కి చెందిన పవర్ సెక్టార్ కంపెనీ బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఈ కంపెనీలో షేర్లు ఉన్న వారికి బైబ్యాక్ పాలసీ ద్వారా 20 శాతం అదనంగా చెల్లించి కొనుగోలు చేస్తోంది. ప్రస్తుత రేటుతో పోలిస్తే 100 షేర్లకు రూ.8000 ఎక్కువ లాభం రానుంది. ఇందుకు సంబంధించిన రికార్డ్ తేదీని తాజాగా ప్రకటించింది. స్మాల్ క్యాప్ కేటగిరి పవర్ సెక్టార్ కంపెనీ నావా లిమిటెడ్ తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఇటీవల జరిగిన సమావేశంలో కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు షేర్ బై బ్యాక్ పాలసీకి ఆమోదం తెలిపినట్లు కంపెనీ వెల్లడించింది. టెండర్ ఆఫర్ ద్వారా రూ. 360 కోట్లు విలువైన సుమారు 72 లక్షల షేర్లు కొనుగోలు చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ బై బ్యాక్‌కి అర్హులైన వాటాదారులను నిర్ణయించేందుకు రికార్డు తేదీని కంపెనీ తాజాగా ప్రకటించడం జరిగింది. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. రూ. 360 కోట్లతో రూ. 1 ఫేస్ వ్యాల్యూ గల 72 లక్షల ఈక్విటీ షేర్లను టెండర్ మార్గంలో వాటాదారుగా నుంచి తిరిగి కొనుగోలు చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఒక్కో షేరుకు రూ. 500 పెట్టి కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించింది. అంటే ప్రస్తుతం ఉన్న కంపెనీ షేర్ ధరతో పోలిస్తే ఇది సుమారు 20 శాతం అధికంగా ఉండడం గమనార్హం. ఇక ఈ షేర్ బై బ్యాక్ అమలు కోసం కంపెనీ ఫిబ్రవరి 28, 2025ని రికార్డు తేదీగా నిర్ణయించినట్లు వెల్లడించింది. అంటే ఆ రికార్డ్ తేదీ నాటికి షేర్లు కలిగి ఉండి బైబ్యాక్ పాలసీకి అంగీరిస్తే కంపెనీ ఒక్కో షేరుకు రూ.500 పెట్టి షేర్లను కొనుగోలు చేస్తుం ది. ఈ రోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్‌లో నావా లిమిటెడ్ షేరు 1.70 శాతం నష్టపోయి రూ. 416 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 673.90 వద్ద ఉండగా కనిష్ఠ ధర రూ. 217.72 వద్ద ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు 11 శాతం లాభాన్ని ఇవ్వగా, అలాగే గత నెల రోజుల్లో ఈ షేరు 5 శాతం నష్టపోయింది. అదే విధంగా గత ఆరు నెలల్లో ఈ షేరు సుమారు 11 శాతం నష్టాలు మిగిల్చింది. అదే గత ఏడాది కాలంలో 61 శాతం లాభాన్ని ఇచ్చింది.

# 70 నిమిషాల రూల్ ఆ టోల్ ప్లాజాలకు వర్తించదు..

ఫిబ్రవరి 17వ తేదీ నుంచి కొత్త ఫాస్టాగ్ రూల్స్ అమలులోకి వచ్చాయి. వాహనదారులకు 70 నిమిషాలు మాత్రమే సమయం ఉంటుందని, ఫాస్టాగ్ ఇనాక్టివ్‌గా ఉంటే డబుల్ ఛార్జీలు పడతాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ తెలిపింది. అయితే ఈ విషయంలో వాహనదారుల్లో గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ క్లారిటీ ఇచ్చింది. ఆ టోల్ ప్లాజాలకు కొత్త రూల్స్ వర్తించవని భారీ ఊరట కల్పించింది.

వాహనదారులకు ఊరట కలిగించే వార్త చెప్పింది కేంద్రం. ఫాస్టాగ్‌కి సంబంధించి ఇటీవల నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జారీ చేసిన కొత్త రూల్స్‌పై క్లారిటీ ఇచ్చింది. ఫిబ్రవరి 17, 2025 నుంచి అమలులోకి వచ్చిన 70 నిమిషాల నిబంధనలు వాహనదారుల్లో గందరగోళానికి దారి తీసిన క్రమంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కీలక ప్రకటన చేసింది. జనవరి 28వ తేదీన ఎన్‌పీసీఐ జారీ చేసిన కొత్త మార్గదర్శకాలు జాతీయ రహదారులపై ఉండే టోల్ ప్లాజాలకు వర్తించవని స్పష్టం చేసింది. దీంతో వాహనదారులకు భారీ ఊరట లభించడంతో పాటు గందరగోళానికి తెరదించినట్లయింది.




టోల్ ప్లాజా రీడర్ వద్దకు చేరుకునే సమయానికి 60 నిమిషాల కంటే ఎక్కువ టైం వాహనం ఫాస్టాగ్ ఇనాక్టివ్‌లో ఉండడం, స్కాన్ చేసిన 10 నిమిషాల తర్వాత ఇనాక్టివ్‌లోకి వెళ్లిన సందర్భంగా సదరు ట్రాన్సాక్షన్‌ను తిరస్కరిస్తారంటూ ఎన్‌పీసీఐ కొత్త రూల్స్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఫాస్టాగ్ ఇనాక్టివ్‌లో ఉండి ట్రాన్సాక్షన్ తిరస్కరణకు గురైన సందర్భంలో డబుల్ టోల్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ క్రమంలో వాహనదారుల్లో గందరగోళం నెల కొంది. అసలు ఈ రూల్ ఏంటో చాలా మందికి అర్థం కాలేదని చెప్పవచ్చు. అయితే వాహనం టోల్ ప్లాజా దాటినప్పుడు ఫాస్టాగ్ స్టేటస్ విషయంలో ఫాస్టాగ్ జారీ చేసిన బ్యాంక్, టోల్ పేమెంట్ అందుకున్న బ్యాంకుల మధ్య ఏర్పడుతున్న వివాదాల పరిష్కారం కోసం ఎన్‌పీసీఐ ఈ కొత్త రూల్స్ తీసుకొ చ్చినట్లు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తెలిపింది.

అన్ని జాతీయ రహదారులపై ఉండే టోల్ ప్లాజాలు ఇప్పటికే ఐసీడీ 2.5 ప్రోటోకాల్ పాటిస్తున్నాయని ఎన్‌హెచ్ఏఐ స్పష్టం చేసింది. దీని కింద ఫాస్టాగ్ కస్టమర్లు టోల్ ప్లాజాకు చేరుకునే ముందు ఎప్పుడైనా రీఛార్జ్ చేసుకునే వెసులుబాటు ఉందని, ఇక్కడ 70 నిమిషాల రూల్ వర్తించదని నొక్కి చెప్పింది. అయితే, ఈ కొత్త రూల్స్ రాష్ట్ర రహదారులపై ఉన్న టోల్ ప్లాజాలకు వర్తిస్తాయని, రాష్ట్ర రహదారులపై ఉన్న టోల్ గేట్లు ప్రస్తుతం ఐసీడీ 2.4 ప్రోటోకాల్‌ను పాటిస్తున్నట్లు తెలిపింది. అయితే, వాటిని సైతం ఐసీడీ 2.5 ప్రోటో కాల్‌కి మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపింది. అయితే టోల్ ప్లాజాల వద్ద ఎలాంటి ఇబ్బందులు పడకుండా వాహనదారులు తమ ఫాస్టాగ్ వాలెట్‌ను ఆటో మేటిక్‌గా రీఛార్జ్ చేసుకునేలా యూపీఐ సహా సేవింగ్స్ అకౌంట్, కరెంట్ అకౌంట్‌తో లింక్ చేసుకోవాలని జాతీయ రహదారుల సంస్థ సూచించింది. రాష్ట్ర రహదారులపై ప్రయాణించే వారికి 70 నిమిషాల రూల్ వర్తిస్తుందని గుర్తుంచుకోవాలి. ఇనాక్టివ్ ఫాస్టాగ్ ఉన్న వారు కచ్చితంగా చెక్ చేసుకుని యాక్టివ్ చేసుకోవాలి. లేదంటే డబుల్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది.

# ఉబర్ బుక్ చేస్తున్నారా? క్యాష్ పేమెంట్ మాత్రమే..

ఉబర్ ఆటోలు బుక్ చేస్తున్నారా? ఇకపై క్యాష్ పేమెంట్ మాత్రమే చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు కొత్త నిబంధనలు, షరతులు మార్చింది ఉబర్ సంస్థ. నేరుగా ఆటో డ్రైవర్‌కే క్యాష్ పేమెంట్స్ చేయాలని తెలిపింది. నగరవాసులు కచ్చితంగా ఈ వివరాలు తెలుసుకోవాలి.

హైదరాబాద్ సహా ముఖ్యనగరాల్లో ఉబర్ ఆటో సేవలు వినియోగించుకుంటున్న కస్టమర్లకు బిగ్ అలర్ట్. క్యాబ్ అగ్రిగేటర్ ఉబర్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆటోలు బుక్ చేశాక నగదు రూపంలోనే నేరుగా ఆటో డ్రైవర్‌కే పేమెంట్లు చేయాలని పేర్కొంది. అంటే ఆటో డ్రైవర్, ప్రయాణికుడి మధ్య జరిగే ట్రాన్సాక్షన్ల విషయంలో ఉబర్ జోక్యం చేసుకోదు. ఈ మేరకు సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్ విధానాన్ని అందిపుచ్చుకోవడంలో భాగంగానే ఉబర్ సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. కొత్త విధానాన్ని ఫిబ్రవరి 18, 2025 నుంచే అమలులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. ఆటోల నుంచి ఇకపై ఎలాంటి కమీషన్ సైతం వసూలు చేయమని ఉబర్ సంస్థ తన బ్లాగ్ పోస్టులో పోర్కొంది.



ఉబర్ యాప్ ద్వారా ఇకపై మీరు ఆటో రిక్షా బుక్ చేసినప్పుడు మీకు సమీపంలో ఉన్న ఆటో డ్రైవర్లతో అనుసంధానం చేస్తుంది. బుక్ అయ్యాక పేమెంట్లు నేరుగా సదరు ఆటో డ్రైవర్‌కి నగదు రూపంలో చెల్లించాలి. లేదా డ్రైవర్ సూచించిన యూపీఐకి పేమెంట్లు చేయొచ్చు. ఉబర్ క్రెడిట్స్ సహా ఉబర్ సంబంధిత ఇతర ప్రమోషనల్ ఆఫర్లు ఈ రైడ్లకు వర్తించవని కస్టమర్లు గుర్తుంచుకోవాలి. అలాగే సదరు ట్రిప్?కి సంబంధించి ఆటో డ్రైవర్ల నుంచి ఎలాంటి కమీషన్ ఛార్జులు సైతం వసూలు చేయబోమని ఉబర్ తన బ్లోగ్ పోస్టులో తెలిపింది. క్యాన్సిలేషన్లకు సంబంధించి కూడా ఏ ఛార్జీలు విధించబోమని ఉబర్ పేర్కొంది.

రైడ్ బుకింగ్ సమయంలో ఉబర్ యాప్ కేవలం ధర మాత్రమే సూచిస్తుంది. అలాగని అదే ఫైనల్ రేటు కాదని గుర్తుంచుకోవాలి. ఆటో డ్రైవర్, ప్రయాణి కుల పరస్పర అవగాహనతో తుది మొత్తా న్ని నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. అంటే ఇకపై ఆటో డ్రైవర్లు పూర్తిగా స్వతంత్రంగా వ్యవహరిస్తారని ఉబర్ తెలిపింది. తమ సంస్థ కేవలం రైడర్లకు కనెక్ట్ చేసే ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లా మాత్రమే వ్యవహరి స్తుందని స్పష్టం చేసింది. ఇప్పటికే ఓలా, ర్యాపిడో కమీషన్ ఆధారంగా కాకుండా ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో సర్వీసులు అందించే సేవలు ప్రారంభించాయి. అంటే ట్రిప్‌కు కమీషన్ కాకుండా ప్లాట్ ఫామ్ వాడుకునేం దుకు డ్రైవర్లు కొంత చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి ట్రిప్‌కి కమీషన్ అనేది ఉండదు. ఒక్కసారి చెల్లించి ఆటో ట్రైవర్లు రైడర్లతో కనెక్ట్ కావచ్చు. ఆపైన రైడ్‌కి ఎంతైనా ధర నిర్ణయించుకోవచ్చు.

# ఈసారి ఉద్యోగులు, పెన్షనర్లకు నిరాశే..



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించి డియర్‌నెల్ అలవెన్స్ డియర్‌నెస్ రిలీఫ్ సమీక్ష ప్రకటన వచ్చే నెలలోనే ఉంటుంది. అయితే, డీఏ పెంపు అనేది జనవరి, 2025 నుంచే అమలులోకి వస్తుంది. డీఏ, డీఆర్‌పై సమీక్ష అనేది ప్రతి ఏడాది రెండు సార్లు (జనవరి, జులై)లో ఉంటుంది. ఇది ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రీయల్ వర్కర్స్ ప్రకారం ఉంటుంది. సీపీఐ అనేది ద్రవ్యోల్బణాన్ని సూచిస్తుంది. దీని ప్రకారమే డీఏ ఎంత పెంచాలనేది కేంద్రం నిర్ణయిస్తుంది. ఈసారి డీఏ పెంపు చాలా తక్కువగా ఉండవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. డిసెంబర్ నెలకు సంబంధించిన కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (ద్రవ్యోల్బణం) గణాంకాలను కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ప్రకటించింది. కాబట్టి జులై- డిసెంబర్ 2024కి సంబంధించిన పూర్తి డేటా అందుబాటులో ఉంది. దీని ప్రకారమే జనవరి 2025 డీఏ సమీక్ష ఉంటుంది. అయితే, లెబర్ బ్యూరో ప్రకారం డిసెంబర్ 2024లో కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ద్రవ్యోల్బణం 0.8 పాయింట్లు తగ్గి 143.7గా నమోదైంది. సీబీఐ ఐడబ్ల్యూ ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపు 2 శాతంగా ఉండనుందని అంచనా. ఇది జనవరి 2025 నుంచి అమలు కానుంది. 7వ వేతన సంఘం ప్రకారం ఇప్పటికే డీఏ అనేది 54 శాతానికి చేరుకుంది. ఇప్పుడు మరో 2 శాతం పెంచినట్లయితే 56 శాతానికి చేరనుంది. అయితే, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈసారి డీఏ, డీఆర్ పెంపు 3 శాతంగా ఉంటుందని అంచనా వేశారు. కానీ, కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ దిగివచ్చింది. దీంతో జనవరి- జూన్ 2025 కాలానికి గానూ డియర్‌నెస్ అలవెన్స్ 2 శాతంగా పెంచవచ్చని అంచనా వేస్తున్నారు. డీఏ, డీఆర్ అనేది గడిచిన 12 నెలల సీపీఐ-ఐడబ్ల్యూ గణాంకాల సగటు ఆధారంగా నిర్ణయిస్తారు. జులై 2024 నుంచి డీఏ అనేది 53.65 శాతంగా ఉంది. సీపీఐ అనేది పెరుగుతూ తగ్గుతూ వచ్చిన క్రమంలో డీఏ, డీఆర్ పర్సంటేజ్ క్రమంగా పెరిగింది. జనవరి 2025 తుది లెక్కల ప్రకారం డీఏ అనేది 55.98 శాతం ఉంటుందని 7వ వేతన సంగం ఫార్ములా ప్రకారం అంచనా వేస్తున్నారు. కేంద్ర కేబినెట్ ఉద్యోగులకు డీఏ పెంపుపై మార్చి 2025లో నిర్ణయం తీసుకోవచ్చు. గతంలోని ప్రకటనలు చూసుకుంటే జనవరి డీఏ పెంపుపై మార్చి మొదటి వారంలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటోంది.

# ఎన్నికల్లో ఓడిపోయుంటే నా జీవితం నాశనమయ్యేది

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షాకింగ్ కామెంట్లు చేశారు. దేశ నాయకులతో పాటు వివిధ దేశాల అధ్యక్షులను సైతం తన మాటలు, చేతలతో హడలెత్తించే ఆయన.. ఇటీవలే జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఓడిపోతే తన పరిస్థితి ఎలా ఉండేదో చెప్పారు. తన జీవితం నాశనం అయ్యేదని.. కేసులు, న్యాయపరమైన చిక్కులతో తరచుగా తిరిగాల్సి వచ్చేదని అన్నారు. దాన్ని ఊహించుకోవడానికే తనకు చాలా ఇబ్బందిగా అనిపిస్తుందని వెల్లడించారు. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షాకింగ్ కామెంట్లు చేశారు. తమ దేశంతో పాటు ఇతర దేశాల అధ్యక్షులు, ప్రధాన మంత్రులను సైతం తన మాటలు, చేతలతో భయపెట్టే ఈయన.. ఎన్నికల్లో ఓడిపోతే తన పరిస్థితో ఎలా ఉండేందో వివరించారు. గత ఎన్నికల్లో ఓడిపోయినందుకే.. గత సర్కారు తనకు చుక్కలు చూపించిందని చెప్పారు. ఇప్పుడు ఓడిపోయి ఉంటే మాత్రం తన జీవితం నాశనం అయ్యేదని.. తరచుగూ కోర్టులు, కేసులంటూ తిరగాల్సి వచ్చేదన్నారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు స్వీకరించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే రెండోసారి అధ్యక్షుడిగా అమెరికా అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచే ట్రంప్ చాలా దూకుడుగా



వ్యవహరిస్తున్నారు. అక్రమంగా తమ దేశంలోకి వలస వచ్చిన విదేశీయులను ప్రత్యేక సైనిక విమానాల ద్వారా వారి స్వస్థలాలకు పంపిస్తున్నారు. దీనిపై ఎంత వ్యతిరేకత వస్తున్నా ఏమాత్రం పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోతున్నారు.

అంతేకాకుండా అనేక మందిని ఉద్యోగాల నుంచి తొలగించి.. పాలన కొనసాగిస్తున్నారు. ఓవైపు పనామా కాలువను చేజిక్కుంచుకోవాలని, గ్రీన్‌లాండ్ దీవిని కొనుగోలు చేయాలని, కెనడాను అమెరికా 51 రాష్ట్రంగా మార్చాలని ఉందంటూ వివరించారు. ఇలా ఇంత మంది కోపానికి కారణం అవుతూనే, అనేక మందిని భయభ్రాం తులకు గురి చేస్తున్న ట్రంప్ తాజాగా షాకింగ్ కామెంట్లు చేశారు. ఎవరికీ భయపడని ఆయన ఎన్నికల్లో ఓడిపోతే తన జీవితం దుర్భరంగా మారి ఉండేదని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఓడిపోయి ఉంటే తన పరిస్థితి చాలా ఘోరంగా ఉండేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. గత సర్కారు తనతో చాలా దారుణంగా వ్యవహరించిందని మియామీలో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొని ఆరోపించారు. అంతేకాకుండా న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కుంటూ జీవితం గడిపే పరిస్థితి వచ్చుండేదన్నారు. అలాగే ఈ ఎన్నికల్లో ఓడిపోతే.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు చాలా ఆలోచించే వాడినని చెప్పారు. ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో అంతా షాక్ అవుతున్నారు. ఎంతో ధైర్యంగా ఉండే ఈయన కూడా భయపడతారా అంటూ కామెంట్లు చేస్తున్నారు.

# భారత్‌లోకి టెస్లా ఎంట్రీ. మస్క్‌పై ట్రంప్ అసంతృప్తి

అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రికల్ వాహనాల తయారీ సంస్థ, ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా భారత్ మార్కెట్‌లోకి ఎంట్రీ కోసం వేగంగా అడుగులు వేస్తుంది. ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. టెస్లా సీఈవో మస్క్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీ తర్వాత టెస్లా కీలక చర్యలు తీసుకుందని పలు నివేదికలు చెబుతున్నాయి. భారత్‌లో ప్లాంట్ ఏర్పాటుకు మస్క్ ప్రయత్నాలు ప్రారంభించడంపై అమెరికా అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన ఈవీ దిగ్గజం టెస్లా.. త్వరలోనే భారత మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనుంది. ఇప్పటికే భారత్‌లో నియామక ప్రక్రియ ప్రారంభించిన విషయం తెలిసిందే. షోరూంల ఏర్పాటు కోసం కూడా ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీల వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటుచేయాలనే ఎలాన్ మస్క్ ప్రణాళిక 'అన్యాయమే' అని ఆయన వ్యాఖ్యానించారు. మస్క్ పక్కన ఉండగానే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇరువురూ కలిసి ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్‌లోకి టెస్లా ఎంట్రీపై ట్రంప్ మాట్లాడారు.

"ఈ ప్రపంచంలోని ప్రతి దేశం అమెరికాను వినియోగించుకోడానికి ప్రయత్నిస్తోంది. భారీ సుంకాలతో మానుంచి లబ్ధి పొందాలని చూస్తుంటారు.. దీంతో ఎలాన్ మస్క్ తన కార్లను విక్రయించడం కష్టంగా మారుతోంది. ఇందుకు ఉదాహరణ భారతే..! ఇప్పుడు ఆయన (మస్క్) భారత్‌లో ప్లాంట్ ఏర్పాటుచేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన వరకు అది మంచిదే కావొచ్చు.. కానీ, అమెరికా పరంగా ఇది చాలా అన్యాయమైన నిర్ణయమే" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీతో గతవారం జరిగిన భేటీని ట్రంప్ గుర్తుచేసుకున్నారు. ఇరువురి భేటీలో ఎలక్ట్రిక్ కార్లపై అధిక సుంకాల విషయాన్ని మోదీతో తాను ప్రస్తావించినట్లు తెలిపారు. సుంకాల సమస్యను పరిష్కరించుకోవడం సహా వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం కోసం భారత్, అమెరికాలు కలిసి పనిచేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు వెల్లడించారు. ఇటీవల అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా




చీఫ్‌తో మోదీ సమావేశమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత కొన్ని రోజులకే ఆ సంస్థ భారత్‌లో నియామకాలు చేపట్టింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచే కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉంది. అయితే, విద్యుత్ వాహనాలు తయారీ ప్లాంట్ ఏర్పాటుపై టెస్లా ఇంకా నిర్ణయం తీసుకోలేదు. భారత్‌లోని పలు నగరాల్లో షోరూమ్‌లను తెరిచేందుకు ప్లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఓ నివేదిక ప్రకారం తొలి రెండు షోరూమ్‌ల ఏర్పాటుకు దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబయి నగరాలను ఎంపిక చేసినట్లు నివేదిక తెలిపింది.

# పని లేని వారంతా దోమలు పట్టి డబ్బులు సంపాదించొచ్చు..

ఏ పనీ చేయకుండా ఇంట్లో కూర్చునే వాళ్లను ఎగతాళి చేసేందుకు.. ఇంట్లో కూర్చుని ఈగలు కొడుతున్నావా అంటుంటారు. కానీ ఇలా చేస్తే కూడా డబ్బులు వస్తాయంటోంది ఫిలిప్పీన్ దేశం. అయితే ఈగలకు బదులుగా దోమలు. వాటిని చంపినా, బతికుండగానే పట్టుకొచ్చిన డబ్బులు ఇస్తామని ప్రకటించింది. ముఖ్యంగా ఐదు దోమలు పట్టిస్తే రూ.1.50 (రూపాయిన్నర) ఇవ్వబోతున్నట్లు వివరించింది. దీంతో చిన్న పిల్లల నుంచి పండు ముసలి వాళ్ల వరకు దీన్ని ఉపయోగించుకోవాలని దోమల వేట సాగిస్తున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఎలాంటి పనీ పాట లేకుండా ఇంట్లో ఉత్తిగా తిని కూర్చునే వాళ్లను తిట్టేందుకు.. ఏంట్రా ఇంట్లో కూర్చుని ఈగలు ఊపుతున్నావా అంటూ అంటుంటాం. కానీ ఇలా చేయడం కూడా ఓ పనేనని, అందుకు డబ్బులు కూడా వస్తాయని చెబుతోంది ఓ దేశం. అయితే ఇక్కడ ఈగలకు బదులుగా దోమలు పట్టాలని, అలా చేస్తే డబ్బులు కూడా చెల్లిస్తామంటోంది. చనిపోయిన లేదా బతికున్న ఐదు దోమలను పట్టిస్తే.. రూపాయిన్నర (రూ.1.50) ఇస్తామని వివరిస్తోంది. మరి ఇలాంటి బంపరాఫర్ ప్రకటించిన దేశం ఏది, ఇందులు ఇలాంటి నిర్ణయం తీసుకుందో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

ఫిలిప్పీన్స్ రాజధాని మనీలా నగరానికి సమీపంలో ఉన్న అడిషన్ హిల్స్ పట్టణ గ్రామంలో లక్షకు పైగా జనాభా నివాసం ఉంటోంది. ఈ మధ్య కాలంలో అక్కడ దోమలు ఎక్కువ అయ్యాయట. ఈక్రమంలోనే అనేక మందికి డెంగీ, ఇతర అనారోగ్య సమస్యలు వస్తున్నాయట. వీటన్నిటికి దోమలే కారణం కాగా.. ఇటీవలే ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. అంతేకాకుండా ఫిబ్రవరి 1వ తేదీ వరకే 28 వేల 234 మంది డెంగీ బారిన పడ్డారు. దీంతో ఈ గ్రామస్థులు అంతా తెగ ఆందోళన చెందుతున్నారు.

కేసులు అంతకంతంకూ పెరగడం, మరణాలు కూడా మొదలు కావడంతో గ్రామ నాయకుడు ఓ అద్భుతమైన ప్లాన్ వేశాడు. తమ గ్రామంలోంచి దోమలను తరిమేసేందుకు ఓ వినూత్నమైన ప్రయోగం చేపట్టారు. ముఖ్యంగా గ్రామంలోని ప్రజలందరికీ.. బంపరాఫర్ ఇస్తూ దోమలు పట్టి తెచ్చిన వాళ్లకు డబ్బులు ఇస్తామని ప్రకటించారు. అయితే అవి బతికి ఉన్నా, చనిపోయినా ఫర్వాలేదని.. ఐదు దోమలకు గాను ఒక ఫిలిప్పీన్ పెసో (భారత కరెన్సీలో రూపాయిన్నర అంటే రూ.1.50) ఇస్తామని చెప్పారు.



దీంతో గ్రామస్థులతో పాటు ఇతర దేశాలు సైతం షాక్ అవుతున్నాయి. ఇదెక్కడి ఆఫర్ సామీ ఇంటూ పలువురు నెటిజెన్లు కామెంట్లు కూడా చేస్తున్నారు. కానీ ఆ గ్రామస్థులు మాత్రం ఎంచక్కా ఇంట్లోనే కూర్చుని దోమలు పట్టుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. చిన్న పిల్లల నుంచి పండు ముసలి వాళ్ల వరకు దోమలను చంపడమే లక్ష్యంగా పెట్టుకుని.. ఇంటితో పాటు ఆవరణ, మురుగు కాలువలు, రోడ్లపై తిరుగుతున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధిన వార్త నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈక్రమంలోనే పలువురు మా గ్రామం కూడా ఇలాంటి ఆఫరిస్తే.. వేలు సంపాదించేవాడిని నేనంటూ ఓ నెటిజెన్ చెప్పుకొచ్చాడు. దోమల బ్యాట్‌తోనే క్రికెట్ ఆడుతూ.. పాకెట్ మనీ సంపాదించుకునేవారిమంటూ మరికొంత మంది తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు. మరి ఈ ఆఫర్ వింటే మీకేమనిపిస్తుందో కామెంట్ల రూపంలో చెప్పేయండి.

# ఎవరినో గెలిపించే ప్రయత్నం..

ప్రభుత్వ వ్యవస్థలో సంస్కరణల కోసం ఎలాన్ మస్క్ సారథ్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్)ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటుచేశారు. అమెరికాలో పన్ను చెల్లింపుదారుల సొమ్మును వివిధ దేశాల కోసం ఖర్చు పెడుతున్నారని, వాటన్నింటినీ నిలిపివేస్తున్నట్లు ఇటీవల మస్క్ ప్రకటించారు. ఇందులో భాగంగా భారత్‌లో ఓటింగ్ శాతం పెంచడానికి అందజేస్తోన్న రూ.187 కోట్లతో పాటు బంగ్లాదేశ్‌లో రాజకీయ స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి కేటాయించిన రూ.215 కోట్లు సహా పలుదేశాలకు కేటాయించిన సాయాన్ని కూడా డోజ్ రద్దు చేసింది. భారత ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అందించే 21 మిలియన్ డాలర్లు (రూ.187 కోట్లు) ఆర్థిసాయాన్ని ఇటీవల యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని మరోసారి సమర్థించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ .. సంచలన వాఖ్యలు చేశారు. భారత ఎన్నికల్లో జోక్యం చేసుకోడానికి మాజీ అధ్యక్షుడు బైడెన్ ప్రయత్నించారంటూ పరోక్షంగా ఆరోపించారు.

మియామీలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన మరోసారి ఈ నిధుల అంశాన్ని ప్రస్తావించారు. "భారత్‌లో ఓటింగ్ శాతం పెంచడానికి మనం ఎందుకు 21 మిలియన్ డాలర్లను ఖర్చు చేయాలి? బహుశా మరెవర్నో గెలిపించేందుకు వారు (బైడెన్ ప్రభుత్వం) ప్రయత్నించినట్లు అర్థమవుతోంది. దీని గురించి భారత ప్రభుత్వానికి తప్పనిసరిగా తెలియజేయాలి.. అదే కీలక ముందడుగు అవుతుంది' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే ఈ నిధుల రద్దు అంశంపై దేశంలో రాజకీయ దుమారం రేగుతోంది. ఈ క్రమంలో ట్రంప్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.

రెండు రోజుల కిందట కూడా ఈ నిధుల రద్దు గురించి మాట్లాడారు. "భారత్‌కు మనమెందుకు 21 మిలియన్ డాలర్లు (రూ.187 కోట్లు) ఇవ్వాలి. వాళ్లదగ్గరే బోల్డంత డబ్బు ఉంది. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు వసూలు చేస్తోన్న దేశాల్లో అది ఒకటి. ఈ విషయంలో అమెరికా ఎన్నడూ భారత్‌ను అందుకోలేదు... నాకు భారతీయులు, ఆ దేశ ప్రధాని మోదీపై చాలా గౌరవం ఉంది. కానీ, వారి ఓటింగ్ శాతాన్ని పెంచడానికి డబ్బులు ఇవ్వాలా? మరి మన దేశంలో ఓటర్ల పరిస్థితి ఎలా ఉంది..?" అని ట్రంప్ ప్రశ్నించారు. యూఎస్ఎఐడీ ద్వారా పలు దేశాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు అమెరికా నిధులు అందజేస్తోంది. అయితే, ఇదో నేర సంస్థ అని, రాడికల్స్ దీన్ని నడుపుతున్నారంటూ డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్‌లు ఆరోపిస్తూ ఇతర దేశాలకు ఇచ్చే నిధుల్లో కోత విధించారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ఫిబ్రవరి 16న జాబితా ప్రకటించింది.

# నటి వాసుకికి పవన్ సాయం

2లక్షల ఆర్థిక సాయం అందచేత



అమరావతి: డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ మరోమారు పెద్ద మనసు చాటుకున్నారు. 'పాకీజా'గా తెలుగు ప్రేక్షకులకు నవ్వులు పంచిన నటి వాసుకికి ఆర్థిక సాయం అందించారు. సొంతంగా 2లక్షలను అందించారు. ఒకప్పుడు తెలుగులో వైవిధ్యమైన పాత్రలతో అలరించిన ఆమె ప్రస్తుతం ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఇటీవల ఆమె విడుదల చేసిన వీడియో చూసి, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. పాకీజా దీనస్థితి ఆయన దృష్టికి రావడంతో మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయానికి పిలిపించి రూ. 2లక్షలు తక్షణ ఆర్థిక సాయం చేశారు. ఈ మొత్తాన్ని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పి. హరిప్రసాద్, పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ వాసుకికీ అందజేశారు. తన దుస్థితి తెలిసి ఆర్థికసాయం చేసిన పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞత చెబుతూ, ఆమె భావోద్వేగానికి గురయ్యారు.

ఇటీవల వాసుకి ఓ వీడియోను విడుదల చేశారు. తాను పూట గడవక దీనస్థితిలో ఉన్నట్లు అందులో తెలిపారు. 'నేను హాస్య నటి పాకీజా. ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంలకు నా నమస్కారాలు. నేను చాలా కష్టాల్లో ఉన్నా. మూడేళ్లుగా షూటింగ్స్ లేక ఇబ్బంది పడుతున్నా. ఇండస్ట్రీలో అవకాశాలు లేకపోవడంతో నా సొంత ఊరు కారైకుడికి వచ్చేశా. ఏదైనా సాయం చేస్తారేమోనని సీఎంను కలవడానికి నేను రెండుసార్లు విజయవాడ వచ్చా. కానీ, కలవడం

చాలా కష్టమైంది. ఆ తర్వాత డిప్యూటీ సీఎంను కలవాలని ప్రయత్నించినా కలవలేకపోయానని పేర్కొంది. తమిళనాడులో నాకు ఆధార్ ఉంది. దీని ఆధారంగా ఏపీలో నెల నెలా పెన్షన్ వచ్చేట్లు ఏదైనా సాయం చేయండి. మీ కాళ్లు పట్టుకుని వేడుకుంటాను. భర్త, పిల్లలు ఎవరూ లేరు. అనాథగా ఉంటున్నా. గతంలో చిరంజీవి గారు, నాగబాబు గారు సాయం చేశారు. ఇప్పుడు ఏపీ సీఎం చంద్రబాబు గారు, పవన్ గారు దయచేసి నన్ను ఆదుకోవాలి. నాకు కనీసం పెన్షన్ అందేలా చేయండి' అని వాసుకి కోరారు. ఆమె మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన తక్షణం రూ. 2లక్షలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం వాసుకి మాట్లాడుతూ.. 'తమిళనాడులో ఎవరూ నన్ను పట్టించుకోలేదు. తమ్ముడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు నా స్థితి గురించి చెప్పగానే రూ. 2లక్షలు ఆర్థిక సాయం చేశారు. ఆయనది గొప్ప మనసు. చిరంజీవి అన్నయ్య, నాగబాబు అన్నయ్య సహా మెగా కుటుంబం చాలాసార్లు నన్ను ఆదుకుంది. వదినమ్మ ఇచ్చిన చీరలు కట్టుకుని బతుకుతున్నా. ఇప్పుడు ఆర్థికసాయం చేసి, 'మేమున్నాం' అన్నారు. చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

మూడేళ్లకే అది కాస్తా కూలేశ్వరంగా మారింది

నీళ్లు ఫామ్ హౌజ్‌కు.. నిధులు కెసిఆర్‌కు

నిజామాబాద్ సభలో మంత్రి సీతక్క ఘాటు విమర్శలు



నిజామాబాద్: బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని ఇంఛార్జీ మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. కేవలం కమిషన్ల కోసం కట్టిన ప్రాజెక్ట్ గురించి గొప్పలు చెప్పుకోవడం బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. మంగళవారం నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. 2014 తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిధులు, నియామకాలు అని చెప్పి నిధులన్నింటిని కెసిఆర్ కుటుంబసభ్యులు నీళ్లన్నీ ఫాంహౌస్ లోకి తరలించారని ఆరోపించారు. వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టేనని అన్నారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పండించిన రైతులకు రూ 500 బోనస్ ఇస్తుందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇళ్లకు కరెంట్ ఇస్తోందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం పదేళ్లలో కేవలం 60 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతికార్యకర్త కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. గ్రూపు రాజకీయాలతో పార్టీ స్థాయి తగ్గిపోతుందని కార్యకర్తలు, నాయకులను హెచ్చరించారు. ఈ నెల 4 వ తేదిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నూతన పిసిసి నియామకం తర్వాత మొదటి సారిగా రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. అందుకు ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని పిలుపు ఇచ్చారు. ఆ రోజు ప్రతి కాంగ్రెస్ నాయకులకు, పార్టీ దిశ నిర్దేశర చేస్తారని తెలిపారు. అందుకే ప్రతి నియోజక వర్గ ఇంఛార్జీలు తమ పరిధి గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు సురేశ్ షెట్కార్, సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్, మదన్ మోహన్, లక్ష్మీ కాంతారావు, సంజయ్, బల్మూరి వెంకట్, వీరం బొజ్జ, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు వస్తున్నా ఆదరణతో బాబుకు భయం

వైకాపా నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్

నెల్లూరు:వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి కు వస్తున్న ఆదరణ చూసి ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు భయం పట్టుకుందని వైసిపి మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తెలిపారు. చంద్రబాబుపై నెల్లూరులో నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సొంత మామపై చెప్పులు వేయించిన వ్యక్తి చంద్రబాబు అని వెన్నుపోటు పొడిచి టిడిపిని లాక్కున్న దుర్మార్గుడు అని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సభలను ఎవరైనా అడ్డుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఎన్ని ఆంక్షలు పెట్టినా సింహం రావడం పక్కా అని అన్నారు. సింహపురి సింహాల (ఒతినీనిబ ÷ూతిపరజూబీసతి) ముందు చంద్రబాబు కుట్రలు సాగవు అని ఎపి ప్రభుత్వం ఆంక్షలే బాబు పతనానికి సంకేతాలు కాబోతున్నాయని నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి హెచ్చరించారు.

## 76వసంతంలోకి వెంకయ్యనాయుడు శుభాకాంలు తెలిపిన చంద్రబాబు

అమరావతి:ఏ హోదాలో ఉన్నా ప్రజాసేవే పరమావధిగా భావించడం వెంకయ్య నాయుడి ప్రత్యేకత అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసించారు. విశిష్ట వ్యక్తిత్వమే వెంకయ్యకు రాజకీయాల్లో ప్రత్యేకతను తెచ్చి పెట్టిందన్నారు. 76వ వసంతంలోకి అడుగు పెట్టిన మాజీ ఉపరాష్ట్రపతి
వెంకయ్యనాయుడికి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లో ప్రవేశించి దేశ అత్యున్నత స్థానానికి చేరిన అరుదైన వ్యక్తి అని కొనియాడారు. వెంకయ్య మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, మరింతగా ప్రజాసేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు ఎక్స్‌లో సీఎం తెలిపారు.

# బిఆర్ఎస్ గురించి తెలుసుకుని మాట్లాడాలి

ప్రజలు మరోమారు కెసిఆర్ పాలన కోరుకుంటున్నారు

## బిజెపి కొత్త అధ్యక్షుడికి మాజీ స్పీకర్ మధుసూధనరావు చురక

హైదరాబాద్:బీఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోయారనే బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూధనాచారి తెలిపారు. ఆయనకు రాజకీయలా పట్ల అవగహన లేదని అర్థం అవుతుంది.. అతడి మాటలతో ప్రజల్లో కొత్త ఉత్సాహం నింపాలి అన్నారు. బీజేపీ బీసీని అధ్యక్షుడు చేస్తారని అన్నారు.. జాక్ పాట్ లాగా రాష్ట్ర అధ్యక్షుడు అయ్యాడు రామచందర్ రావు.. ఇక, ఆయన అడుగు పెట్టగానే రాజా సింగ్
కమలం పార్టీకి రాజీనామా చేశారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ని తక్కువ చేసి మాట్లాడినంత మాత్రన మా పార్టీని తక్కువ చేసినట్లు కాదు.. దేశంలో గతం కంటే బీజేపీ స్థానాలు తక్కువ వచ్చాయి.. కానీ, తెలంగాణ సీట్లు పెరుగాయని మాజీ స్పీకర్ మధుసూదన చారి వెల్లడించారు.
ఇక, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తున్నారని బీజేపీని నమ్ముతారు అని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి చెప్పుకొచ్చారు. మాటలల్లో అనేకం చెప్పి, పనుల్లో మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ పాలన జరుగుతుంది.. తెలంగాణ ప్రజల యొక్క ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఒక్కటే పని చేస్తుంది.. శాసనసభ ఎన్నికల్లో ఎంఐఎంతో బీజేపీ పోటీ పడుతూ ఉంటుంది అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం అనేది అర్థం పర్థం లేని మాటలు.. ఇక, ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా మాటల్లో తెలంగాణలో దోపిడీ కొనసాగితుందని తెలుస్తుంది.. మా పార్టీని బాద్నాం చేయడానికి ఈ రెండు పార్టీలు ఒకటవ్వలని చూస్తున్నాయి.. తెలంగాణ ప్రజలకు రాజకీయ పార్టీలపై స్పష్టమైన అవగాహన ఉంది.. రెండు పార్టీలు తెలంగాణ ప్రయోజనాలను చక్కదిద్దలేదు.. కేసీఆర్ పాలన పునరావృతం కావాలని ప్రజలు అంటున్నారు.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణలో లేదని మధుసూధనాచారి తేల్చి చెప్పారు.

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం

రెవెన్యూ అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



హైదరాబాద్: తెలంగాణలో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. అన్నింటినీ పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఏప్రిల్ 17 నుంచి జూన్ 20 వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు వివరించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులు, వాటిని భూభారతి పోర్టల్‌లో నమోదు ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన వాటిని పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని మంత్రి సూచించారు. అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్‌గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో
వివరాలను రాతపూర్వకంగా దరఖాస్తుదారులకు పంపాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించి తద్వారా వచ్చిన 8,27,230 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తుల డేటాను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.
సర్వే నంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడు భూములు తదితర 30 రకాల భూ సమస్యలకు చెందిన 8.27 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# బెదరించి నాపైనా అత్యాచారం

మోనోజిత్ మిశ్రాపై మరో యువతి సంచలన ఆరోపణలు



**కోల్‌కతా:** బెంగాల్ రాజధాని కోల్‌కతాలో లా స్టూడెంట్‌పై గ్యాంగ్ రేప్ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగానే.. ఈ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న మోనోజిత్ మిశ్రాపై మరో యువతి సంచలన ఆరోపణలు చేసింది. మోనోజిత్ మిశ్రా తనను కూడా బెదిరించి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపించింది. రెండేళ్ల క్రితం ఓ పని మీద కాలేజ్‌కు వెళ్తే బెదిరించి తనపై దాడి చేసి లైంగికంగా వేధించాడని తెలిపింది. ఈ విషయం బయటకు చెబితే నా తల్లిదండ్రులు, సోదరిని చంపేస్తానని బెదిరించడంతో ఇన్నాళ్లు ఎవరికీ విషయం చెప్పలేదని బాధితురాలు తెలిపింది. పోలీసులను సంప్రదించడానికి తనకు భయం వేస్తోందని వాపోయింది. తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే, కళాశాల బోర్డు అధ్యక్షుడు అశోక్ కుమార్ దేబ్ అతనికి అండగా ఉన్నాడని.. మిశ్రాకు ఉన్న రాజకీయ సంబంధాల వల్లే ఈ ఘటనపై తాను అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేయలేదని చెప్పింది.
మిశ్రాపై గతంలో అనేక పోలీసు ఫిర్యాదులు నమోదైనప్పటికీ అతని రాజకీయ ప్రభావం వల్ల పోలీసులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితురాలు ఆరోపించింది. తనే కాకుండా దాదాపు 15 మంది విద్యార్థినులు మోనోజిత్ మిశ్రా చేతిలో బలైపోయారని యువతి సంచలన ఆరోపణలు చేసింది. మోనోజిత్ మిశ్రా బ్యాచ్‌మేట్స్ కూడా అతనిపై ఇవే తరహా వ్యాఖ్యలు చేశారు. అతడు ఎప్పుడు ఇతరులను ఇబ్బందులకు గురరి చేసేవాడని తెలిపారు. కళాశాల క్యాంపస్‌లో యువతులను వేధించేవాడని ఆరోపించారు. 2025 జూన్ 28న సౌత్ కలకత్తా లా కాలేజీకి చెందిన ఒక మహిళా విద్యార్థినిపై అత్యాచారం చేశాడనే ఆరోపణలపై మోనోజిత్ మిశ్రాతో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మిశ్రా గతంలో
తనకు పెళ్లి ప్రపోజ్ చేస్తే..
తాను తిరస్కరించానని.. దీంతో ఇద్దరు విద్యార్థులు చూస్తుండగానే తనపై అత్యాచారం చేశాడని బాధితురాలి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# పాశమైలారం ఘటన దురదృష్టకరం

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి

సహాయక చర్యలు పరిశీలించి బాధితులకు పరామర్శ




సంగారెడ్డి: పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటన చాలా దురదృష్టకరమైన సంఘటన అని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు 48 మంది మృతదేహాలు సంఘటన స్థలంలో లభ్యమయ్యాయని చెప్పారు. ఇంకా 11 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందన్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి తెలిపారు. మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారంలో ఘటన స్థలాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కొత్త అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావుతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సంస్థ ఫార్మా కంపెనీలకు రా మెటీరియల్ అందిస్తుందన్నారు. గతంలో సైతం ఒక పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్ కారణంగా 11 మంది చనిపోయారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఉన్నతాధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాల్సి ఉందని ప్రభుత్వానికి ఆయన సూచించారు. పరిశ్రమల్లో తనిఖీలు, లంచాల కోసం జరుగుతున్నాయా..? లేక నామ్ కే వాస్తే ప్రకారం జరుగుతున్నాయా..? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పొట్ట కూటి కోసం వచ్చి.. ఇలా ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంతో 46 మంది చనిపోవటం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. సిగాచి సంస్థలకు
ఈ ఘటనలో మృతి చెందిన వారి జాబితా వచ్చిన తర్వాత ఆ యా రాష్ట్రాల వారికి తమ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారి కోసం త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పరిశ్రమల ప్రాంతంలో కచ్చితంగా అంబులెన్స్ ఉండే విధానం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఆ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహకరిస్తామని స్పష్టం చేశారు. శిధిలాల కింద మృతదేహాల కోసం పోలీస్ జాగిలాలను వినియోగించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. చనిపోయిన కుటుంబ సభ్యులు సొంత రాష్ట్రాలకు వెళ్లిపోతానంటే వారికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఇది రాజకీయాలు చేసే సమయం కాదంటూ విలేకర్లు అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాస్తా ఘాటుగా సమాధానమిచ్చారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్లనే పాశమైలారం దుర్ఘటన

బాధిత కుటుంబాలకు కోటి పిరహారం చెల్లించాలి

సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ



హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు సమీపంలోని పాశమైలారంలో జరిగిన పేలుడులో సుమారు 40 మందికి పైగా మృతి చెందారు. ఈ ఘటనపై సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ స్పందించారు. ఈ సందర్భంగా పటాన్ చెరువు కెమికల్ ఫ్యాక్టరీలో మృతులకు కోటి రూపాయల పరిహారం చెల్లించాలి అని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తనిఖీ విభాగాలు సరిగ్గా పని చేయక పోవడం వల్ల
ప్రమాదం జరిగింది అని ఆరోపించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించక పోవడంతో పాటు నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రమాదం చోటు చేసుకుంది.. ఇది ఫ్యాక్టరీ యాజమాన్యం జరిపిన హత్య.. రాష్ట్రంలో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీలపై తనిఖీ విభాగాలను ఏర్పాటు చేయాలని సీపీఐ నారాయణ కోరారు.
ఖీ।జీట ంబెనీ: ఏజీతి ÷ూరజీనీజీస: అందుకే పాక్ పహల్గామ్ దాడి చేసింది.. ట్రంప్ వాదన అంతా తప్పు.అలాగే, ఏపీ సీఎం చంద్రబాబుకు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ లేఖ రాశారు. మదనపల్లి హార్సిలీ హిల్స్ రామ్ దేవ్ బాబాకు అప్పగించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. అది పతంజలి కాదు అనైతిక పతంజలి అంటూ విమర్శలు గుప్పించారు. కార్పొరేట్లకు మించిన కార్పొరేట్ రామ్ దేవ్ బాబా.. కార్పొరేట్ ముసుగులో ఉన్న దొంగ బాబాకు హార్సిలీ హిల్స్ ను రామ్ దేవ్ బాబాకు ఇవ్వడం సరైన నిర్ణయం కాదన్నారు. టూరిజం, యోగా అభివృద్ధికి ఇస్తున్నారనడం సరికాదు.. జిడ్డు కృష్ణమూర్తి ఫౌండేషన్ కి ఇచ్చి ఉంటే బాగుండేది అన్నారు. మదనపల్లి హార్సిలీ హిల్స్ రామ్ దేవ్ బాబుకు ఇవ్వడాన్ని సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.. బాబా రామ్ దేవ్ ను ఏపీకి రానివ్వమని కె. నారాయణ తేల్చి చెప్పారు.

# నగరంలో జోరువానతో రోడ్లన్నీ జలమయం

## ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డ వాహనదారులు



హైదరాబాద్: నగరంలో మరోసారి వర్షం బీభత్సం సృష్టిస్తుంది. నగరంలోని పలు ప్రాంతాల్లో అకస్మాత్తుగా కుండపోత వర్షాలు కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్ నగర్, కూకట్‌పల్లి, ఎల్బీ నగర్, మియాపూర్, అమీర్‌పేట, టోలిచౌకి, బీరంగూడ, పటాన్ చెరువు, బీహెచ్‌ఈఎల్, షేక్ పేట్, మెహిదీపట్నం, లంగర్ హౌస్, కోఠి, గచ్చిబౌలి, అత్తాపూర్ లాంటి ప్రాంతాల్లో వర్షానికి ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించిపోయింది. అయితే, వర్షం కురవడంతో ఐటీ కారిడార్ లోని ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైకి వరద నీరు వచ్చి చేరడంతో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయింది. రోడ్లపైకి నీరు రావడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షానికి వాహనాలు స్లోగా ముందుకు కదలడంతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. మరి కొన్ని గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే, జీహెచ్‌ఎంసీ టాస్క్‌ఫోర్స్, డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లు రంగంలోకి దిగాయి.



# రక్తంలో కొలెస్ట్రాల్ తగ్గాలంటే...

రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే స్ట్రోక్స్, గుండెపోటు వంటి సమస్యలు వస్తాయి. శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు అవసరం. కానీ, ఆ కొవ్వుని సరైన స్థాయిలో ఉంచుకోవాలి. శరీరంలోని కొవ్వుని కరిగించడంలో వాము హెల్ప్ చేస్తుంది. దానిని ఎలా తీసుకోవాలో తెలుసుకోండి. రక్తంలో కొవ్వు.. కొవ్వు అనేది రక్తం, కణాల్లో కనిపించే మైనపు పదార్థం. శరీరంలోని కొవ్వుని కాలేయం ఎక్కువగా వాడుతుంది. మిగిలినది మనం తినే ఆహారం నుండి వస్తుంది. శరీరానికి కొవ్వు అవసరం. ఇది శరీరంలో విటమిన్ డి, హార్మోన్లు, ద్రవాలను తయారుచేస్తాయి. శరీర అవయవాల పనితీరుకు హెల్ప్ చేస్తుంది. కానీ, ఎక్కువ అయితే మంచిది కాదు. శరీరంలో ఇది చాలా ఎక్కువగా ఉంటే ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఇది ఎక్కువ రోజులు కొనసాగితే గుండెలోని ధమనులకి మంచిది కాదు. దీని వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే కొవ్వు స్థాయిని అదుపు చేయాలి. సహజంగా కొవ్వుని కంట్రోల్ చేసేందుకు వాము హెల్ప్ చేస్తుంది. వాములో పోషకాలు.. వాములో నియాసిన్, థయామిన్, సోడియం, ఫాస్పరస్, పొటాషియం, ప్రోటీన్, జింక్, ఐరన్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, సోడియం, ఫోలేట్, విటమిన్ ఎ, మెగ్నీషియం, కాల్షియం వంటి విటమిన్స్, మినరల్స్ ఉన్నాయి. ఇందులో కొవ్వు ఆమ్లాలు, ఫైబర్, ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్, యాంటీ ఆక్సిడెంట్స్ కూడా ఉన్నాయి. ఇందులో ముఖ్యమైన నూనె ఉంటుంది. కొవ్వుని ఎలా తగ్గిస్తుంది.. వాములోని ఫైబర్, ఫ్యాటీ యాసిడ్స్ ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్‌కి హెల్ప్ చేస్తాయి. ఇది ఆహారానికి రుచిని ఇస్తుంది. ముఖ్య పోషకాల స్టోర్ హౌస్. ఆయుర్వేదం వాముని ఎక్కువగా సిఫార్సు చేస్తుంది. వాములో యాంటీ హైపర్లిపిడెమిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేస్తాయి. ఎలా తీసుకోవాలి.. వాము మంచిదే అయినప్పటికీ, ఎక్కువగా తీసుకోకూడదు. వాముని వంటలో వాడుతుంది. ఓ గ్లాస్ నీటిలో ఓ టీ స్పూన్ లేదా ఐదు గ్రాముల వాము వేసి స్టౌ ఆఫ్ చేయండి. కొన్ని నిమిషాలు అలానే మరిగించాలి. ఆ తర్వాత గోరువెచ్చగా ఉన్నప్పుడే తాగాలి. దీనిని నానబెట్టి తాగితే శరీరంలో థైమోల్ శోషణ వేగవంతం అవుతుంది. బెస్ట్ రిజల్ట్స్ కోసం ఉదయాన్నే తాగాలి. ఇది గుర్తుంచుకోండి.. వాముని ఎక్కువగా తీసుకుంటే కళ్ళు తిరిగి, వికారం, వాంతులు అవుతాయి. దీని వల్ల అలర్జీ వచ్చే అవకాశం ఉంది. వాముని శారీరక స్థితిని బట్టి వైద్యుల సలహా మేరకు తీసుకోవాలి. వాము ప్రయోజనా లు పొందడానికి దీనిని ఆహారంలో తీసుకోవాలి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.



# పెద్దవారికి థైరాయిడ్ ఉంటే..

ఈ రోజుల్లో థైరాయిడ్ సమస్యతో బాధపడేవారి సంఖ్య ఎక్కువవుతోంది. వృద్ధుల్లోనూ థైరాయిడ్ సమస్య ఎదురవుతోంది. వయస్సు మీద పడినవారిలో ఎక్కువగా హైపోథైరాయిడి జం వచ్చే అవకాశం ఉంది. వృద్ధుల్లో థైరాయిడ్ హార్మోన్ మోతాదులు తగ్గుతుంది, ఇది వయసుతో పాటు నెమ్మదిగా ఎక్కువవుతుంది కూడా. అయితే, చాలా మందికి హైపోథైరా యిడిజం ఉన్నట్లు తెలియదు. లక్షణాలు సరిగ్గా కనిపించకపోవ డం, వేరే అనారోగ్యాల కారణంగా.. హైపోథైరాయిడిజం ఉందని తెలుసుకోలేరు. థైరాయిడ్ హార్మోన్ మోతాదులు తగ్గితే.. శరీరంలో అవయవాల పనితీరు నెమ్మదిస్తుంది. థైరా యిడ్ హార్మోన్ విడదుల తక్కువైతే.. జ్ఞాపకశక్తి తగ్గిపోవచ్చు, చర్మం పొడిబారటం, మలబద్ధకం, బరువు పెరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. వృద్ధుల్లో హైపోథైరాయిడిజమ్ లక్షణాలు ఎలా ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం. కీళ్లు, కండరాలు నొప్పులు.. వయస్సు మీద పడేకొద్దీ.. కీళ్లు, కండరాల నొప్పులు రావడం సహజం అయితే, శరీరంలో థైరాయిడ్ స్థాయిలు తగ్గినా.. కీళ్లు, కండరాల నొప్పులు వచ్చే అవకాశం ఉంది. . హైపోథైరాయిడిజమ్‌లో జీవక్రియ నెమ్మదిస్తుంది, దీంతో ఒంట్లో నీరు ఎక్కువవుతుంది. ఇది కీళ్లు, కండరాల నొప్పులకు దారితీస్తుంది. ముఖ్యంగా కాళ్లలోని పెద్ద కండరాల నొప్పులు వచ్చే ప్రమాదం ఉంది. కొలెస్ట్రాల్ పెరుగుతుంది.. థైరాయిడ్ హార్మోన్లు మోతాదు తక్కువైతే.. శరీరం కొలెస్ట్రాల్‌ను విడగొట్టలేదు. చెడ్డ కొలెస్ట్రాల్‌ను తొలగించలేదు. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు పెరిగిపోతాయి. మలబద్ధకం.. శరీరంలో థైరాయిడ్ హార్మోన్ హార్మోన్లు పడిపోతే.. మలబద్ధకం సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. థైరాయిడ్ హార్మోన్ తక్కువైతే.. శరీరంలో పేగు కదలకలు మందగిస్తాయి. దీని కారణంగా స్టీల్ మూవ్‌మెంట్ తక్కువగా ఉంటుంది.గుండె సమస్యలు.. హైపోథైరాయిడిజమ్ వల్ల రక్తం పరిమాణం తగ్గుతుంది. గుండె కండర సంకోచాలు బలహీనమవుతాయి. గుండె వేగం నెమ్మదిస్తుంది. ఇవన్నీ గుండె సమస్యలకు దారితీస్తాయి. గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే నీరసం ఆవహిస్తుం టుంది. నెమ్మదిగా నడుస్తుంటారు. సమస్య మరింత తీవ్రమైతే ఊపిరితిత్తుల్లో, కాళ్లలో నీరు చేరుతుం ది. ఇది ఆయాసం, కాళ్ల వాపులకు దారితీ స్తుంది. మానసిక సమస్యలు.. థైరాయిడ్ పనితీరు తగ్గితే.. కుంగుబాటు (డిప్రెషన్)కు దారితీస్తుంది. కొందరు భ్రాంతులకూ లోనవుతుంటారు. మతిమరుపు.. జ్ఞాపకశక్తి తగ్గటం, ఏకాగ్రత కుదరకపోవటం, నిర్ణయాలు సరిగా తీసుకోలేకపో వటమూ హైపోథైరాయిడిజమ్ లక్షణాలు కావొచ్చు. ఎందుకంటే మెదడు పనితీరు, విషయగ్రహణ, మానసిక స్థితి తీరుతెన్నుల్లో థైరాయిడ్ హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి తగ్గిపోతే వీటి పనితీరూ మారిపోతుంది.

# పెదాలు నల్లగా మారి పగులుతున్నాయా..







చలికాలం వచ్చిదంటే చాలు.. చాలా మందికి పెదవులు పగిలిపోతాయి. ఈ సమస్యని దూరం చేయాంటే ఏం చేయాలో చూద్దాం. చలికాలం వచ్చిదంటే చాలు. చర్మ సమస్యలు వస్తాయి. అందులో ముఖ్యంగా పెదాలు కూడా పగులుతుంటాయి. దీంతో చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఇలాంటి సమస్యల్ని దూరం చేయాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో తెలుసుకోండి. గ్రీన్ టీ వాడిన బ్యాగ్స్‌ని వేడినీటిలో నానబెట్టి తర్వాత పెదాలపై అప్లై చేసి మసాజ్ చేయడం వల్ల పెదాలపై నలుపుని తగ్గిస్తాయి. రెగ్యులర్‌గా ఇలా చేస్తే పెదాలపై నలుపు తగ్గుతుంది. ఈ టిప్ వారానికి రెండు సార్లు ఫాలో అవ్వొచ్చు. కొబ్బరి నూనె.. కొబ్బరి నూనెలో మాయిశ్చరైజర్ గుణాలు ఉన్నాయి. ఇవి పెదవుల అందాన్ని, మృదుత్వాన్ని పెంచడానికి హెల్ప్ చేస్తాయి. కాబట్టి రోజూ రాత్రి పడుకునే ముందు కొబ్బరినూనె అప్లై చేయడం మంచిది. పసుపు.. కొందరి పెదాలు నల్లగా మారుతుంటాయి. అలాంటి సమస్యని దూరం చేయాలంటే పాలలో పసుపుని బాగా కలిపి పెదాలపై అప్లై చేయాలి. కాసేపటి తర్వాత మెల్లిగా మసాజ్ చేస్తూ పెదాలను క్లీన్ చేయాలి. బాదం ఆయిల్.. బాదం ఆయిల్‌లో మాయిశ్చరైజింగ్ గుణాలు కూడా ఉన్నాయి. ఇది పెదాలను హైడ్రేట్‌గా ఉంచడంలో సాయపడతాయి. దీనివల్ల పెదాల అందాన్ని పెంచుతాయి. దోసకాయ.. దోసకాయ తురుము కూడా పెదాలని అందంగా చేస్తుంది. అందుకోసం ముందుగా దోసకాయని తురుములా చేయాలి. అందులో నుంచి రసాన్ని పిండాలి. పెదవులపై ఈ రసాన్ని రాయండి. దీని వల్ల పెదాలపై నలుపు తగ్గుతుంది. పెదాలు పగలకుండా ఉంటాయి. రోజ్ వాటర్.. రోజ్ వాటర్ ఓ ఆస్ట్రింజెంట్. దీన్ని అప్లై చేస్తే పెదాల నుండి టాక్సిన్స్ తగ్గి పెదాలు అందంగా మారతాయి. కాబట్టి, రెగ్యులర్‌గా ఈ రోజ్ వాటర్ అప్లై చేస్తే పెదాలు మాయిశ్చర్ అవుతాయి. పెదాలపై తేమ పెరుగుతుంది. తేనె.. తేనె కూడా నేచురల్ మాయిశ్చరైజర్. దీన్ని పెదాలపై అప్లై చేస్తే పెదాలు హైడ్రేట్ అవుతాయి. దీంతో పొడిబారడం సమస్య తగ్గి పెదాలు పగిలిపోవడం వంటి సమస్యలు తగ్గుతాయి. ఇలాంటి సహజ పదార్థాలు వాడడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవు. నిమ్మరసం.. నిమ్మరసం అనేది ఓ సహజ బ్లీచింగ్ ఏజెంట్. నిమ్మరసాన్ని పెదాలపై రాయాలి. 10 నిమిషాల తర్వాత కడిగితే పొడిబారడం తగ్గుతుంది. దీని వల్ల పెదాలపై చర్మాన్ని సున్నితంగా మారుస్తుంది. పెదాలు పగలవు. కలబందలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. దీనిని పెదాలపై అప్లై చేస్తే పొడి పెదాలు, ఇతర సమస్యలు దూరవుతాయి. అందుకే రెగ్యులర్‌గా ఈ టిప్ ఫాలో అయితే పెదాలు పగలడం, నల్లగా మారడం వంటి సమస్యలు ఉండవు.













# మీ పిల్లలు తినేప్పుడు ఫోన్ చూస్తున్నారా..?

ఈ రోజుల్లో పిల్లలకు ఫోన్ చూస్తూ తినడం అలవాటైపోయింది. అయితే, ఈ అలవాటు వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారింది. ప్రతి ఒక్కరూ స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగిస్తున్నారు. పిసి పిల్లల్లోనూ ఫోన్ వాడకం వ్యసనంగా మారుతోంది. చాలా మంది అమ్మలు.. పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తూ ఉంటారు. భోజనం తినడానికి కొంచెం మారం చేసినా.. ఫోన్ పిల్లల ముందు పెట్టేస్తుం టారు అమ్మలు. ఒక అధ్యయనం ప్రకారం, 2 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 90 శాతం మంది మొబైల్ ఫోన్‌లను చూస్తూ ఆహారం తింటున్నారని తేలింది. పిల్లల కడుపు నిండుతుందని అనుకుంటున్నారు కానీ.. ఫోన్ చూసి ఆహారం తినడం వల్ల అనేక దుష్ప్రభావాలు ఎదురవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పద్ధతి క్రమంగా పిల్లలకు అలవాటుగా మారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. ఫుడ్ టేస్ట్ చూడలేరు.. పిల్లలు మొబైల్ చూస్తూ తింటే.. అతను ఎంత తింటున్నాడో అతనికి తెలియదు. వారి ప్లేట్‌లో ఏ ఫుడ్ ఉందో కూడా చూడరు. అటువంటి పరిస్థితిలో, ఒకరు అవసరానికి మించి తింటారు, ఇది ఊబకాయం ముప్పును పెంచుతుంది. మొబైల్ చూస్తూ ఆహారం తినడం వల్ల, పిల్లలు ఆహారాన్ని రుచి చూడటం మరచిపోతారు. తిండి బాగుందో లేదో అతనికి అర్థం కాదు. పిల్లవాడు మొబైల్ చూస్తూ తింటాడు, ఎప్పుడు ఆహారం తిన్నాడో కూడా అతనికి గుర్తిండదు. ఆహారం ఆలస్యంగా జీర్ణమవుతుంది.. భోజనం చేస్తూ ఫోన్ చూడటం వల్ల జీవక్రియ రేటు తగ్గుతుంది. దీని వల్ల ఆహారం ఆలస్యంగా జీర్ణమవుతుంది, కొవ్వును కాల్చే ప్రక్రియ కూడా మందగిస్తుంది. మీ చిన్నారి ఫోన్ చూస్తూ తింటుంటే, ఫిజికల్‌గా యాక్టివ్‌గా లేకపోతే.. అతని జీవక్రియ మందగించే అవకాశం ఉంది.

తల్లి-పిల్లల బంధంపై ప్రతికూల ప్రభావం పడుతుంది.. పిల్లలు స్మార్ట్‌ఫోన్‌కు ఎడిక్ట్ అయితే.. తల్లిదండ్రులతో అతని బాండింగ్‌పా ఎఫెక్ట్ పడుతుంది. పిల్లలు స్మార్ట్ ఫోన్ చూస్తూ తింటుంటే.. వాళ్లు అన్నం తినిపిస్తున్న అమ్మ వంక కూడా చూడడు. ఈ అలవాటు తల్లీ, బిడ్డ బంధంపై చెడు ప్రబావం చూపుతుంది. అంతేకాదు.. పిల్లల మెదడుకు కూడా హానికరం చేస్తుంది. కళ్లకు హాని చేస్తుంది.. పిల్లలు స్మార్ట్‌ఫోన్ చూస్తూ ఉంటే.. వారి కళ్లు కూడా బలహీనపడతాయి. మహమ్మారి తర్వాత పిల్లల్లో మయోపియా పెరగడానికి ఈ అలవాటు కూడా ఒక కారణం. ఇలా మానిపించండి.. పిల్లలు తమ తల్లిదండ్రులను చూసి అన్నీ నేర్చుకుంటారు. మీరు భోజన సమయంలో స్మార్ట్‌ఫోన్, లాఫ్‌టాప్‌కు చూడకూడదని గుర్తుంచుకోండి. పిల్లలకు ఫోన్ చూస్తూ తినే అలవాటు ఉంటే, వాళ్లకు ఫుల్ ఆకలిగా ఉన్నప్పుడే భోజనం పెట్టండి. మీ బిడ్డ ఆకలితో ఉన్నప్పుడు, అతను అల్లరి చేయండు,మొబైల్ గురించి ఆలోచించడు. కేవలం భోజనంపైనే ధ్యాస పెడతారు. మొబైల్ లేకుండా ఐదు నిమిషాల పాటు వారికి ఆహారం పెట్టడానికి ప్రయత్నించండి. అతను సరిగ్గా తింటే, ఈ సమయాన్ని పెంచవచ్చు. మీ పిల్లలకు భోజనం పెట్టేప్పుడు.. వాళ్లతో మాట్లాడుతూ ఉండండి. ఫుడ్ టేస్ట్, రంగు గురుంచి అడగండి. నవ్వుతూ, జోకులేస్తూ, సరదాగా గడిపితే మొబైల్ ఫోన్ చూపించి పిల్లలకు తిండి పెట్టాల్సిన అవసరం ఉండదు.







# రోజుకు 6 గంటలు కూర్చునే ఉంటున్నారా..

శారీరక శ్రమ లేకపోతే.. అనేక ఆరోగ్య సమస్యల ముప్పు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో డెస్క్ జాబ్ చేసేవారి సంఖ్య ఎక్కువైంది. కంప్యూటర్, లాప్‌టాప్‌ల ముందే గంటల కొద్దీ సమయం గడుపుతున్నారు. ఆఫీస్ పని పూర్తైన తర్వాత కూడా.. టీవీ, ఫోన్లు చూస్తూ టైమ్‌పాస్ చేసేస్తుంటారు. ఫలితంగా చాలామంది రోజంతా ఇంట్లో ఎలాంటి శారీరక శ్రమ లేకుండా గడుపుతున్నారు. ఇంట్లో ఉండేవారు కూడా బద్ధకం కారణంగా సోఫాలకు, బెడ్‌లకే అతుక్కుపోయి ఉంటున్నారు. రోజూ పగిటి పూట ఆరు గంటలు, అంతకంటే ఎక్కువ సమయం కూర్చునే ఉండటం లేదా పడుకుని ఉండేవారు, శారీరశ్రమ లేనివారు.. నిశ్చల జీవనశైలి ఫాలో అవుతున్నట్లు అర్థం అని నిపుణులు చెబుతున్నారు. శారీరక శ్రమ లేకపోతే అనేక ఆరోగ్య సమస్యలకు ఆహ్వానం పలికినట్లే అని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల తెలియకుండానే మన శరీరానికి బద్ధకం అలవాటవుతుంది. నిశ్చల జీవనశైలి కారణంగా.. అనేక ఆరోగ్య సమస్యల ముప్పు పెరుగుతుంది, మానసిక స్థితిపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. నిశ్చల జీవనశైలి కారణంగా ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయో ఈ స్టోరీలో చూద్దాం. గుండె జబ్బులు ముప్పు పెరుగుతుంది.. తగినంత శారీరక శ్రమ లేకపోతే.. గుండె జబ్బుల ముప్పు పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిశ్చలజీవనశైలి కారణంగా కార్డియోమయోపతి సమస్య వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. కార్డియోమయో పతి వల్ల గుండెకు ఆక్సిజన్-రిచ్ బ్లడ్ పంపింగ్ తగ్గుతుంది. శారీరక శ్రమ లేకపోతే.. శరీరంలో కొవ్వు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. చెడు కొలెస్ట్రాల్ గుండె సమస్యలు, హార్ట్ ఎటాక్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఉబకాయం.. తగినంత శారీరక శ్రమ లేకపోతే.. శరీరంలో క్యాలరీ బర్న్ తగ్గుతుంది. నిశ్చల జీవనశైలి కారణంగా.. శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి, పెద్దలు, యుక్తవయస్కులు వారానికి కనీసం రెండున్నర గంటలు శారీరక శ్రమలో పాల్గొనాలని నిపుణులు సూచిస్తున్నారు. నిశ్చల జీవనశైలి అధిక బరువు, ఊబకాయానికి దారితీయవచ్చని తాజా అధ్యయనం పేర్కొంది. మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది.. వ్యాయామం చేసినప్పుడు.. మెదడు సెరోటోనిన్ వంటి న్యూరోట్రాన్స్మిటర్ల విడుదలను ప్రేరేపిస్తుంది. సెరోటోనిన్ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. నిశ్చల జీవన శైలి ఫాలో అయ్యేవారిలో.. సెరొటోనిన్ విడుదల తక్కువగా ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది.. తగినంత శారీరక శ్రమలేకపోతే.. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ ఎక్కువైతే.. ధమనులలో పేరుకుపోతుంది, ఫలకం ఏర్పడుతుంది, రక్త నాళాలు సంకుచితం అవుతాయి. ఈ సంకుచితం.. రక్త ప్రవాహాన్ని పరిమితం చేస్తుంది, అధిక చెడు కొలెస్ట్రాల్ స్థాయిల కారణంగా.. గుండె రక్తనాళాల్లో పూడికలు ఏర్పడే ముప్పు ఎక్కువవుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే.. గుండె సమస్యలు, స్ట్రోక్, హార్ఎటాక్, హైపర్‌టెన్షన్ వంటి తీవ్ర సమస్యల ముప్పు పెంచుతుంది. టైప్-2 డయాబెటిస్ ముప్పు పెరుగుతుంది.. ఫిజికల్‌గా యాక్టివ్‌గా లేకపోతే.. శరీరం ఇన్సులిన్‌కు తక్కువగా స్పందిస్తుంది. దీంతో టైప్2 డయాబెటిస్ వచ్చే ముప్పు పెరుగుతుంది. పిల్లలతోపాటు పెద్దలూ రోజూ అరగంటైనా వ్యాయామం, శారీరక శ్రమ, యోగా చేస్తే ఎన్నో అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.



# విటమిన్ డి లోపం ఉందా.. ఇలా చేయండి..



విటమిన్ డి లోపం అనేది నేడు చాలా మంది ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య. దీనిని తగ్గించుకునేందుకు ట్యాబ్లెట్స్ వేసుకుంటారు. అలా కాకుండా కొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవచ్చు. అవేంటో చూద్దాం.

విటమిన్ డి లోపం ఉందా.. ఇలా చేయండి..

విటమిన్ డి లోపం.. మిగతా సమయాల్లో కంటే చలికాలంలో ఎక్కువగా ఈ సమస్య వస్తుంది. దీని వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఇమ్యూనిటీ తగ్గడం, ఎముకల సమస్యలు చర్మ, జుట్టు సమస్యల వంటివి వస్తాయి. ఇలాంటివన్నీ దూరమవ్వాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి.

విటమిన్ డి.. విటమిన్ డి అనేది సహజంగానే అందుతుంది. కొన్ని కారణాలతో దీనిని తగిన విధంగా అందకపోతే విటమిన్ డి లోపం సమస్య వస్తుంది. దీని నుంచి బయట పడాలంటే మందులు వాడొచ్చు. అది డాక్టర్ సలహాతోనే తీసుకోవాలి. వీటితో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా మనం మధ్యాహ్నం, రాత్రి సమయంలో ఫ్యాటీ ఫుడ్స్ తింటాం. కాబట్టి, సరైన టైమ్‌కి తినేలా చూసుకోండి. కొవ్వు పదార్థాలు తినకపోతే ఓ చెంచా నెయ్యి తినొచ్చు. విటమిన్ డి ట్యాబ్లెట్స్ తీసుకుంటే నెయ్యి తర్వాతే తీసుకోవాలి. నెయ్యి గుడ్ ఫ్యాట్స్. అందుకే నెయ్యి తర్వాత విటమిన్ డి ట్యాబ్లెట్స్ తీసుకోవాలి. విటమిన్ డి ఓ ముఖ్యమైన కొవ్వు. మీరు ఎక్కువ బెనిఫిట్స్ పొందాలనుకుంటే కొవ్వు పదార్థాలు తినడం, తిన్న వెంటనే ఫ్యాటీ ఫుడ్స్ తింటే బెనిఫిట్స్ అందుతాయి. ఉదయం, సాయంత్రం ఎప్పుడైనా తినొచ్చు. ఫ్యాటీ ఫుడ్స్ మాత్రం తీసుకోవాలి.

డాక్టర్ సలహా.. ఎప్పుడైనా సరే విటమిన్ డి ట్యాబ్లెట్స్ డాక్టర్ సలహా తర్వాతే తీసుకోవాలి. అది కూడా వారు రక్త పరీక్ష చేశాకే ఇస్తారు. అలానే తీసుకోవాలి. ఎందుకంటే చాలా మందికి వేర్వేరు డొసేజెస్ ఉంటాయి. అందుకే అలానే తీసుకోవాలి. సాధ్యమైనంత వరకూ సహజ మార్గాల ద్వారా దీన్ని తీసుకోవచ్చు. వీటితో పాటు.. రోజుకి 10 నిమిషాల పాటు సూర్యరశ్మిలో ఉండాలి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ సూర్యరశ్మికి ఉంటే విటమిన్ డి స్థాయిలు పెరుగుతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. కొన్ని రోజులు రెగ్యులర్‌గా ట్యాబ్లెట్స్ తీసుకుంటే సమస్య తగ్గుతుంది. తర్వాత కొన్ని రోజులు మళ్ళీ సమస్య వస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా విటమిన్ డి స్థాయిని రెగ్యులర్‌గా చెక్ చేయాలి.








# ట్రైలర్స్‌తో దూసుకుపోతున్న తమ్ముడు

టాలీవుడ్‌స్టార్ హీరో నితిన్ 'తమ్ముడు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. చివరిగా రాబిన్ హుడ్‌తో ప్రేక్షకులని పలకరించగా, ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. దీంతో ఇప్పుడు దర్శకుడు వేణు శ్రీరామ్ దర్శకత్వంలో ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా తమ్ముడు సినిమా చేశారు. ఇది జూలై 4న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. ఇంటర్వ్యూలు, ప్రీ రిలీజ్ ఈవెంట్స్ ఇలా సినిమాపై ఆసక్తిని కలిగించే ప్రయత్న చేశారు. మరో రెండు రోజులలో తమ్ముడు చిత్రం విడుదల కానుండగా, చిత్ర బృందం రిలీజ్ ట్రైలర్ కొద్ది సేపటి క్రితం విడుదల చేసింది. నేను పుట్టినప్పుడే మా అమ్మ చనిపోయింది.. అనే డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది.నాకు అమ్మ అయిన నాన్న అయిన అన్నీ మా అక్కే అనే డైలాగ్ ఈ మూవీ సిస్టర్ సెంటిమెంట్‌తో రూపొందుతుంది అని తెలియజేస్తుంది. ట్రైలర్ ఎమోషన్స్, యాక్షన్ తో నిండిపోయింది. మూవీపై భారీ అంచనాలే పెంచింది. ఈ చిత్రం నితిన్‌కి తప్పక మంచి హిట్ ఇస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇందులో సప్తమి గౌడ, వర్ష బొల్లమ్మ, స్వాశిక కథానాయికలుగా నటిస్తున్నారు. చిత్రంలో నితిన్ కి అక్కగా ఒకప్పటి హీరోయిన్ లయ నటిస్తుండగా, ఈ చిత్రంతోనే రీ ఎంట్రీ ఇస్తుంది. మూవీకి సంబంధించిన విడుదలైన టీజర్, పాటలు, ట్రైలర్ లకు మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు ఈ ట్రైలర్ కూడా ఆకట్టుకుంది. అయితే పవన్‌కు వీరాభిమాని అయిన నితిన్ ఇదే టైటిల్‌తో సినిమా చేశారు. సినిమా టైటిల్ ఒక్కటే అయినప్పటికీ స్టోరీలు మాత్రమ వేర్వేరుగా ఉండనున్నాయి. అయితే ఈ సినిమా టైటిల్ వాడడం పట్ల తాను సంతోషంగా లేనని నితిన్ రీసెంట్‌గా పాల్గొన్న ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ కథకు ఆ టైటిల్ మాత్రమే న్యాయం చేస్తుందని ప్రొడ్యూసర్ దిల్ రాజు, డైరెక్టర్ వేణు శ్రీరామ్ భావించి పట్టుబట్టి మరీ తనను ఒప్పించినట్టు నితిన్ చెప్పుకొచ్చారు.

# రానా దగ్గుబాటి మరో కొత్త తరహా చిత్రం



గ్రామీణ నేపథ్యంలో కొత్తపల్లిలో ఒకప్పుడు ప్రస్తుతం వైవిధ్యమైన కథలతో ప్రయోగాలు చేస్తున్న రానా దగ్గుబాటి మరో కొత్త తరహా చిత్రానికి శ్రీకారం చుట్టారు. ఈ సినిమా పేరే ఆసక్తికరంగా 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అని పెట్టారు. గ్రామీణ నేపథ్యం తో సాగే ఈ భావోద్వేగ కథ వెనక సున్నితమైన సామాజిక సందేశం కూడా ఉంది. ఈ చిత్రానికి ప్రవీణ పరుచూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఇదివరకే 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' వంటి చిన్న సినిమాలతో పెద్ద సెన్సిబుల్ హిట్స్ అందించిన ప్రవీణ, ఈసారి మరింత లోతైన కథతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కథలో గ్రామీణ యువకుడు తన జీవితంలో ఎదురైన ఓ అనూహ్య సంఘటన, తరువాత ఎదుర్కొన్న ప్రయాణాన్ని చూపించ నుంది. మారుతున్న సమాజంలో గ్రామీణ సంస్కృతి, విలువలు, సంబంధాలు ఎలా మాయమవుతున్నాయనే విషయాన్ని ఈ చిత్రం లోతుగా చూపనుంది. కాగా ఈ మూవీలో రానా, పూర్తి గ్రామీణ గెటప్‌లో కనిపించనున్నాడు. ఇప్పటి వరకు చూడని ఓ మెలోడ్రామా టిక్, ఎమోషనల్ కోణంలో రానా నటనను ఈ సినిమాలో చూడబోతున్నాం. మేకర్స్ చెబుతున్న దానివల్ల ఇది రానా కెరీర్‌లో కొత్త మలుపు కావొచ్చని అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాకు లాస్ ఏంజిల్స్‌కి చెందిన అవార్డ్ విన్నింగ్ సినిమాటోగ్రాఫర్ విజువల్స్ అందిస్తుండగా, ఈ 'కొత్తపల్లిలో ఒకప్పుడు' త్వరలోనే థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే టైటిల్ పాయింట్, కాన్సెప్ట్ విషయంలో మంచి బజ్ క్రియేట్ అవ్వగా.

# కీర్తి పారితోషికం ఈక్వేషన్..వాళ్లంతా నోర్మూసేలా!

హీరోలతో సమానంగా పారితోషికాలు హీరోయిన్లకు ఇవ్వాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. ముఖ్యంగా బాలీవుడ్ హీరోయిన్లు కొంత మంది ఈ విషయంలో గట్టిపోరాటమే చేస్తున్నారు. దీపికా పదుకొణే, విద్యా బాలన్, కరీనా కపూర్, అలియాభట్ , కత్రినా కైఫ్ లాంటి భామలు పబ్లిక్ గానే డిమాండ్ చేసారు. హీరోలకు ఏ విషయంలో తక్కువ? మేల్ డామినేటెడ్ ఇండస్ట్రీలో ఇక మార్పులు రావా? ఎందుకు ఈ వివక్ష అనే అంశాన్ని తెరపైకి తెచ్చిన సందర్భాలు కోకొల్లలు.వీళ్లను మించి టైర్ 2 భామలైతే మరింతగా తమ గళాన్ని వినిపించారు. తాజాగా కీర్తి సురేష్ పారితోషికం విషయంలో ఓ కొత్త ఈక్వేషన్ తెరపైకి తెచ్చింది. ఒక హీరో ని చూసి ప్రేక్షకులు థియేటర్ కు ఎలా వస్తారో? అదే స్థాయిలో హీరోయిన్ ని చూసి ప్రేక్షకులు థియేటర్ కు వచ్చినప్పుడు సమాన పారితోషికం అడిగితే బాగుంటుంది? అలాంటి వాళ్లకు కచ్చితంగా డిమాండ్ చేసే అధికారం ఉంటుందని తన అభిప్రాయంగా చెప్పుకొచ్చింది.తన వరకూ పారితోషికం అన్నది లాస్ట్ ఆప్షన్ గా ఉంటుందంది. ముందుగా కథ, అందులో తన పాత్ర ఎలా ఉంటుందో చూస్తాను తప్ప పారితోషికం ఎంత చెల్లిస్తారు? అన్నది ఏనాడు ఆలోచించలేదంది. ఇప్పటి వరకూ కమిట్ అయిన సినిమాల విషయంలో ఇదే రూల్ పాటించానని..భవిష్యత్ లోనూ ఇలాగే ఉంటానని తెలిపింది. మృణాల్ ఠాకూర్ కూడా కీర్తి విధానంలోనే సినిమాలు చేస్తోంది.

డబ్బు కంటే చేసే పాత్రకు ప్రాధాన్యత ఇస్తుంది.వీళ్లిద్దరు ఇండస్ట్రీలో రేర్ పీస్ లు. చాలా మంది భామలు పారితోషికం తర్వాత పాత్రల గురించి చర్చిస్తుం టారు. పాత్ర ఎంత గొప్పదైనా నచ్చిన పారితోషికం చెల్లించకపోతే నిర్మొహమాటంగా ఆ ప్రాజెక్ట్ ను వదులు కుంటారు. ఈ విషయంలో నిర్మాతలు కూడా తక్కువేం కాదు. డిమాండ్ ఉన్న వాళ్ల వైపే మెగ్గు చూపడంతో వాళ్లు కొండెక్కి కూర్చుంటారు. ఇండస్ట్రీలో ఈ విధానం మారాలని దిల్ రాజు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంటారు.

# ఇండియన్ సినిమాను ఉన్నతంగా నిలిపే యత్నం

ప్రత్యేకంగా సిద్ధం అవుతున్న వార్-2 ఇండియన్ సినిమాను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు యష్ రాజ్ ఫిలిమ్స్, బాలీవుడ్ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ సిద్ధమవుతున్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ , గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ల కలయికలో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవెయిటెడ్ పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వార్ 2' ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పరచుకుంది. ఇప్పుడు తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. వార్ 2లో యాక్షన్ ఒక్కటే కాదు? ఎనర్జీ పరంగా దుమ్ములేపే డాన్స్ నెంబరు కూడా ఉండబోతోంది. ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో అత్యుత్తమ డ్యాన్సర్లు అని పేరొందిన ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ఇద్దరు కలిసి ఒకే స్క్రీన్‌పై స్టెప్పులేస్తే, అది రొటీన్ సాంగ్ మాదిరిగా కాకుండా డైనమిక్




మ్యూజికల్ ట్రీట్‌గా ఉంటుందని అంటున్నారు. ఇటీవల యష్ రాజ్ స్టూడియోస్‌లో ఈ సాంగ్ కోసం ఇద్దరు హీరోలు రిహార్సల్స్ చేయగా,ఈ రోజు నుంచే షూటింగ్ ప్రారంభమైంది. ఈ డాన్స్ నంబర్‌కి టాప్ కొరియోగ్రాఫర్ నేతృత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. షూటింగ్ పలు రోజులు కొనసాగనుండగా, ఇందులో హైవోల్టేజ్ ఎనర్జీ, ఇంటెన్స్ స్టెప్స్ ఉండనున్నాయన్న టాక్ ఫిలింనగరంలో హీట్ పెంచుతోంది. వార్ 2ను కేవలం యాక్షన్ థ్రిల్లర్‌గా కాకుండా, అన్ని విభాగాల్లోనూ స్టాండర్డ్స్‌ని పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్టీఆర్ ? హృతిక్ మధ్య ÷ట్స్ అన్నీ ఏకంగా హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కుతుండగా, ఇప్పుడు డ్యాన్స్ ఎలిమెంట్ ఈ సినిమాను మరో లెవెల్‌కి తీసుకెళ్లనుంది. ఇద్దరికి సింగిల్ టేక్ డ్యాన్సర్లు అనే పేరుంది. ఎన్టీఆర్ తన బ్లాస్టింగ్ డ్యాన్స్ మూవ్‌లతో తెలుగులో తిరుగులేని డ్యాన్సర్‌గా గుర్తింపు పొందగా, హృతిక్ రోషన్ బాలీవుడ్‌లో తన స్టైలిష్ స్టెప్స్‌తో ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు. అలాంటి స్టార్లను ఒకే పాటలో చూడడం అంటే, అభిమానులకే కాదు , ప్రేక్షకులందరికీ అది జీవితాంతం మరిచిపోలేని విజువల్ ఎక్స్‌పీరియన్స్ అవుతుంది. డ్యాన్స్ సీక్వెన్స్‌తో పాటు పవర్‌ప్యాక్డ్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్న ఈ చిత్రం భారీ అంచనాలతో తెరకెక్కుతోంది.

# పవన్ షూటింగ్ స్పాట్‌లోకి చిరు ప్రత్యక్షం



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక వైపు సినిమాలు, మరోవైపు రాజకీయాలతో బిజీ బిజీగా గడుపు తున్నారు. ప్రస్తుతం పవన్ చేస్తున్న ఈ సినిమాలు ఎప్పుడో విడుదల కావాలి. కాని ఆయన రాజకీయ పనుల వలన డిలే అవుతూ వచ్చాయి. ఇప్పటికే హరి హర వీరమల్లు చిత్ర షూటింగ్ పూర్తి చేయగా,ఈ మూవీని జూలై 24న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇక పవన్ నటిస్తున్న మరో చిత్రం ఓజీ షూటింగ్ కూడా పూర్తైందని తెలుస్తుంది. సుజీత్ దర్శకత్వంలో యాక్షన్ డ్రామాగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. సెప్టెంబరలో మూవీ రిలీజ్‌కి ప్లాన్ చేశారు. ఇక పవన్ ఖాతాలో ఉన్న మరో చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నట్టు సమాచారం. పలు కీలక సన్నివేశాలను పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్నాడు హరీశ్ శంకర్. అయితే ఈ మూవీ సెట్‌కి మెగాస్టార్ చిరంజీవి రావడంతో సందడి వాతావరణం నెలకొంది. సోమవారం రోజు ఉస్తాద్ భగత్ సింగ్ సెట్‌లో అడుగుపెట్టిన చిరంజీవి చిత్రీకరణను దగ్గరుండి వీక్షించారు. దీనికి సంబంధించిన ఓ ఫొటో బయటకు వచ్చింది. ఇందులో చిరు షూటింగ్ సీన్?ను చూస్తుండగా, పవన్ కళ్యాణ్ పక్కనే ఉండడం మనం చూడవచ్చు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,